http://www.agnidharanews.com

# అగ్నిధార

బుధవారం 18 సెప్టెంబర్ 2024

నిజాల నిప్పు కణిక

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

**విలేకరులు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

## తెలంగాణ అంటేనే
# త్యాగం, బలిదానం



- 'ఫామ్ హౌస్ సీఎంను కాదు'
- రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు పోరాడారని
- ఇది ప్రాంతానికో, ఒక కులానికో, ఒక మతానికో వ్యతిరేకంగా జరిగిన పోరాటం కాదు
- ఒక జాతి తన స్వేచ్ఛ కోసం, ఆత్మగౌరవం కోసం రాచరిక పోకడపై చేసిన తిరుగుబాటు.
- ప్రజాస్వామ్య ప్రస్థానానికి నాంది పలికారు
- ఇది తెలంగాణ ప్రజల విజయం.

హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో 'ప్రజాపాలన' దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి గన్ పార్క్ వద్ద అమరవీరులకు నివాళులు అర్పించారు. అనంతరం పబ్లిక్ గార్డెన్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఆ తర్వాత 'ఓ నిజాము పిశాచమా... కానరాడు నిన్నుబోలిన రాజు మాకెన్నడేని..' అన్న దాశరథీ కవితతో తన ప్రసంగం ప్రారంభించారు. తెలంగాణ అంటేనే త్యాగం, బలిదానం అని.. రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు పోరాడారని అన్నారు. '4 కోట్ల తెలంగాణ ప్రజలకు ప్రజాపాలన దినోత్సవం శుభాకాంక్షలు. నిజాం నిరంకుశ రాజును, ఆనాటి రాచరిక వ్యవస్థను మట్టి కరిపించి తెలంగాణ బానిస సంకెళ్లు తెంచిన

- మిగతా3లో



## వంట నూనె ధరలు పెంచవద్దు

- అప్పటి వరకు సరిపడా నిల్వలు ఉన్నాయి...
- దిగుమతి సుంకాన్ని అదనుగా తీసుకొని ధరలు పెంచవద్దని సూచన
- మరో 50 రోజుల స్టాక్ ఉందని వెల్లడించిన కేంద్ర ప్రభుత్వం
- రైతుల ప్రయోజనం కోసం సుంకాన్ని పెంచిన కేంద్రం



## త్వరలో అన్ని గ్రామాలకు
## ఇంటర్నెట్ సదుపాయం

- రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు
- రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు ఫైబర్ నెట్‌వర్క్
- ఈ పైలెట్ గ్రామాల్లో ప్రధానంగా కేబుల్ టీవీ సర్వీస్, కేబుల్ వర్చువల్ డెస్క్‌టాప్ కనెక్టివిటీ, 20 ఎంబీ అన్‌లిమిటెడ్ ఇంటర్‌నెట్ కనెక్టివిటీ, టెలిఫోన్ సౌకర్యం

## సన్నాలకు
# ఫుల్ గిరాకీ

- రాష్ట్రంలో సన్నరకం వరిధాన్యానికి డిమాండ్
- వరి సాగు రైతుల పాలిట సిరులు కురిపించబోతోంది
- వ్యాపారులు వరికోతలకు ముందుగానే రైతులకు కొంతమొత్తం నగదు అ డ్వాన్సుగా చెల్లించి తామే ధాన్యం కొనుగోలు చేస్తామని ఒ ప్పందాలు
- రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవసాయరంగం పట్ల తీసుకున్న సానుకూల నిర్ణయాలు రైతులకు పెద్ద ఎత్తున లబ్ధి



హైదరాబాద్

వ్యవసాయ ఈసారి వరి సాగు రైతుల పాలిట సిరులు కురిపించబోతోంది.. రాష్ట్రంలో సన్నరకం వరిధాన్యానికి డిమాండ్ పెరుగుతూ వస్తోంది. వ్యాపారులు వరికోతలకు ముందుగానే రైతులకు కొంతమొత్తం నగదు అ డ్వాన్సుగా చెల్లించి తామే ధాన్యం కొనుగోలు చేస్తామని ఒ ప్పందాలు కుదుర్చుకుంటున్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవసాయరంగం పట్ల తీసుకున్న సానుకూల

- మిగతా3లో



## భారత్ నిజాయతీ
## ఆకట్టుకుంది

- బిల్‌గేట్స్ ప్రశంసలు
- పోషకాహార లోపం సమస్య పరిష్కారంలో మెచ్చుకోలు
- భారత్‌కు 'ఏ' రేటింగ్ ఇచ్చిన మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు
- విద్య విషయంలో బహుశా 'బీ' రేటింగ్ ఇవ్వొచ్చని వ్యాఖ్య

## అబద్ధాల పునాదులపై ఏర్పడిందే
# కాంగ్రెస్ సర్కారు



- సీఎం రేవంత్ తొండి వాదనలపై హరీశ్‌రావు ఆగ్రహం
- 16వ ఆర్థిక సంఘం ముందు మళ్లీ అవే అబద్దాలను వల్లెవేయడం సిగ్గు చేటు
- రాష్ట్ర ప్రతిష్టను, పరపతిని దిగజార్చేలా వ్యవహరించడం దుర్మార్గం
- రాష్ట్రం దివాళా తీసిందని, ఆర్థిక సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్నట్లు స్వయంగా సీఎం పదే పదే మాట్లాడటం రాష్ట్ర భవిష్యత్తును ప్రశ్నార్థకం చేయడమే

హైదరాబాద్

అబ్దాల పునాదులపై ఏర్పడిందే కాంగ్రెస్ సర్కారు అని.. రాష్ట్రం అప్పుల పాలైందని సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. 16వ ఆర్థిక సంఘం ముందు మళ్లీ అవే అబద్దాలను వల్లెవేయడం సిగ్గు చేటన్నారు. రాష్ట్ర ప్రతిష్టను, పరపతిని దిగజార్చేలా వ్యవహరించడం దుర్మార్గమని మండిపడ్డారు. మెదక్‌లో ఆయన మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం దివాళా తీసిందని, ఆర్థిక సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్నట్లు స్వయంగా సీఎం పదే పదే మాట్లాడటం రాష్ట్ర భవిష్యత్తును ప్రశ్నార్థకం చేయడమేనన్నారు. ఈ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. రూ. 6.85 లక్షల కోట్ల అప్పుందనే తప్పుడు ప్రచారాన్ని ఇంకెన్నిసార్లు, ఇంకెన్ని రోజులు చేస్తారు రేవంత్ రెడ్డి..? అంటూ నిలదీశారు. పబ్లిక్ మీటింగ్‌లు, ప్రచార సభల్లో.. 16వ ఆర్థిక సంఘం ముందు, చివరికి ప్రజాపాలన దినోత్సవం వేదికగా కూడా అదే తొండి వాదన వినిపించడంతో రాష్ట్రానికి వచ్చే ప్రయోజనం ఏముంది? అని నిలదీశారు. గత అసెంబ్లీ సమావేశాల్లోనే రాష్ట్ర అప్పుల విషయంలో మీరు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొడుతూ వాస్తవాలు వెల్లడించానని గుర్తు చేశారు. తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి, మూలధన పెట్టుబడి, సంక్షేమాల కొరకు నెట్‌గా చేసిన అప్పు రూ. 4,26,499 కోట్లు మాత్రమే అని అసెంబ్లీ వేదికగా ఆన్ రికార్డ్ వివరించానన్నారు.

రాష్ట్రానికి శాపం పెట్టడం ఎంత వరకు సమంజసం

తెచ్చిన అప్పులను మూలధనంగా మార్చి, ఎన్ని ఆస్తులు సృష్టించామో.. ఎంత సంపద సృష్టించామో లెక్కలతో సహా చెప్పానన్నారు. అయినా రూ. 6.85లక్షల కోట్ల అప్పు అంటూ.. దివాళా తీసింది అంటూ.. రాష్ట్రానికి శాపం పెట్టడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. దివ్యంగా ఉన్న రాష్ట్రాన్ని దివాళా

- మిగతా3లో

# ప్రతి ఏటా వేడుకలు






ప్రజా ప్రభుత్వంలో విమోచనదినోత్సవ వేడుకలు.

పాల్గొన్న పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.

అగ్నిధారన్యూస్, పెద్దపల్లి కలెక్టరేట్:

మంగళవారం రోజున సెప్టెంబర్ 17న "తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం" సందర్భంగా పెద్దపల్లి జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారదకి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో పెద్దపల్లి స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుతో కలిసి నేరెళ్ల శారద జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...ప్రతిఏటా సెప్టెంబర్ 17వ తేదీని "తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం" గా జరపాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది అన్నారు. 1948, సెప్టెంబరు 17న రాచరిక పాలన ముగిసి తెలంగాణలో ప్రజాస్వామిక పాలన శకం ఆరంభమైన సందర్భాన్ని గుర్తుచేసుకుంటూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17ను "తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం" నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్ణయించింది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మెజిస్ట్రేట్ కలెక్టర్ శ్రీ.కోయ శ్రీహర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, అదనపు కలెక్టర్ జి.వి శ్యామ్ ప్రసాద్ లాల్ (రెవిన్యూ), అదనపు కలెక్టర్ అరుణ శ్రీ (స్థానిక సంస్థలు), డీసిపి చేతన, ఎసిపి గజ్జి కృష్ణ, జిల్లా అధికారులు ప్రజా ప్రతినిదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)" సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గంలో ని రాయికోడ్ మండల షాపూర్ గ్రామనికి చెందిన యువకులు తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య సైన్సు అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి వర్యుల ను కలిసి మహాబాత్పూర్ నుండి పంపాండ్ వరకు గలా ఉన్న బిటి రోడ్డును గత 15 సంవత్సరల నుండి ఒక్కసారి కూడా కనీస మరమ్మతులు చేయలేరు షాపూర్, పంపాడు గ్రామాల ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో మెయిన్ రోడ్డు వరకు వేళలి అంటే 5 కిలోమీటర్ల మేర ప్రయణమే కానీ కనీసం 30 నిమిషాల సమయం వరకు పడుతుంది దీని వల్ల నిత్యం ఆయా రూట్లో తిరిగే స్థానిక ప్రజలు నరకయాతన పడుతున్నము అని యువకులు మంత్రి కి విన్నవించుకున్నారు షాపూర్ గ్రామానికి చెందిన యువకులు మంత్రి కి వినతిపత్రం అందజేశారు మంత్రి వారికి సానుకూలంగా స్పందించి త్వరలో మరమ్మతులు చెపిస్తాము అన్ని హామీ ఇవ్వడం జరిగింది


## రాజీనామా అస్త్రం... ఫ్లస్సా... మైనస్సా...

న్యూఢిల్లీ : జైలు నుంచి విడుదలైన తర్వాత అరవింద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మరి కొద్ది రోజుల్లో ఢిల్లీ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో.. అనేక ఆయుధాలను ఆయన రెడీ చేసుకుంటున్నారు. తాను రెండు రోజుల్లో రాజీనామా చేస్తానని ఆదివారం ప్రకటించి దేశ రాజకీయాలలో కలకలం రేపారు.. ఢిల్లీ మద్యం విధానంలో అవకతవకలు చోటుచేసుకున్నాయనే అభియోగాల నేపథ్యంలో ఆయన అరెస్టయ్యారు. అయితే తనపై పడ్డ అవినీతి మరకను తుడుచుకునేందుకు అరవింద్ కేజ్రీవాల్ ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది. తన నిజాయితీని నిరూపించుకునేందుకు అరవింద్ ఈ ప్రకటన చేసినట్టు సమాచారం. ప్రజల తీర్పు తనకు అనుకూలంగా ఉండే వరకు ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పుకుంటారని అరవింద్ చెప్పడం చర్చనీయాంశంగా మారింది. రాజీనామా అస్త్రం ద్వారా ఆయన ఎలాంటి అడుగులు వెయ్యబోతారనేది ఉత్కంఠ గా మారింది. జైల్లో ఉన్నప్పుడు అరవింద్ కేజ్రీవాల్ పదవికి రాజీనామా చేయలేదు. జైలు నుంచి విడుదల తర్వాత ఆయన ఈ ప్రకటన చేయడం సంచలనంగా మారింది.రాజీనామా తర్వాత ఆయన ముందస్తు ఎన్నికలు వస్తాయని అంచనా వేస్తున్నారా? లేదా మరొకరిని తన స్థానంలో కూర్చోబెడతారా? అనే ప్రశ్నలకు స్పష్టత లేదు. ఒకవేళ ఎన్నికలు జరిగే సమయం వరకు ముఖ్యమంత్రి స్థానంలో ఎవరిని కూర్చోబెడతారనేది ఆసక్తికరంగా మారింది.. రాజీనామా ప్రకటనతో ముందస్తు ఎన్నికలకు అరవింద్ కేజ్రీవాల్ సిద్ధపడ్డారా? అనే ప్రశ్న అందరిలోనూ తలెత్తింది. అయితే పదవీకాలం మిగిలి ఉండగానే ప్రభుత్వాన్ని రద్దు చేయడం వల్ల ఉపయోగముండదని అరవింద్ కేజ్రీవాల్ భావిస్తున్నట్టు తెలుస్తోంది.. అయితే రాజీనామా ప్రకటన చేసిన తర్వాత కొంత సమయానికే ఢిల్లీ స్పీకర్ రామ్ నివాస్ గోయల్ అరవింద్ కేజ్రీవాల్ ను కలవడం..

## మరో ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్

# తెలంగాణకు తప్పదా....

**మహబూబ్ నగర్ :** కృష్ణానదికి ప్రధాన ఉపనదిగా ఉన్న తుంగభద్ర నదిపై మరో నీటిపారుదల ప్రాజెక్టుకు పునాదులు పడబోతున్నాయి. అంధ్రప్రదేశ్ , కర్ణాటక రాష్ట్రాల సరిహద్దుల్లో ఈ ప్రాజెక్టును నిర్మించబోతున్నారు. రెండు రాష్ట్రాల నీటిపారుదల శాఖల అధికారుల మధ్యన ప్రాథమిక చర్చ లు పూర్తయ్యాయి. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూ లు జిల్లా మంత్రాలయం నుంచి పంచముఖి వెళ్లే మార్గంపై రాకపోకలు సాగేందుకు వీలు గా కూడా ఈ ప్రాజెక్టును ఉపయోగించనున్నారు. బ్రిడ్జికం రిజర్వాయర్‌గా ఈ ప్రాజెక్టు ను నిర్మించేందుకు డిపిఆర్ సిద్దం చేయాలని నిర్ణయించారు. కృష్ణా నది బేసిన్ పరిధిలో మహారాష్ర , కర్ణాటక , తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ఉన్నాయి. అయితే కృష్ణానదీజలాలను ఉపయోగించుకో వాలంటే బేసిన్ ప రిధిలో ఉన్న ఈ నాలుగు రాష్ట్రాల భాగస్వామ్యంతోనే నిర్ణయాలు జరగాల్సివుంది. ఉ మ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయాక కృ ష్ణానదీ జలాలకు సబంధించిన తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య నీటివాటాలపై ఇప్పటికే బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్‌లో వాదనలు నడుస్తున్నాయి. రెండు రాష్ట్రాల మధ్య నీటి వినియోగంపై సమన్వయం నెలకొల్పేందుకు కేంద్ర ప్రభుత్వం కృష్ణానదీయాజమా న్య బోర్డును నియమించింది. కృష్ణా నది ప రివాహకంగా ఉన్న ప్రాంతంలో తుంగభద్ర నదిపై ఏ కొత్త ప్రాజెక్టు నిర్మించాలన్న తొలు త కృష్ణాబోర్డులో ప్రతిపాదించాల్సివుంది . తెలంగాణ , ఏపి ప్రభుత్వాల మధ్య ఏకాభిప్రాయం ద్వారానే ఏ ప్రాజెక్టుకైనా అనుమతి పొందాల్సివుంది. అంతేకాకుండా కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి అధ్యక్షతన తెలంగాణ, ఆంధప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు స భ్యులుగా ఉన్న అపెక్స్ కౌన్సిల్‌లో కూడా చ ర్చించి నిర్ణయాలు తీసుకోవాల్సివుంది. అయితే ఇవేవి లేకుండానే తెలంగాణ రాష్ట్రం తో నామమాత్రంగానైనా చర్చించకుండా, క నీసం సమాచారం కూడా ఇవ్వకుండా ఆం ధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాలు ముం దుకు పోతున్నాయి. బ్రిడ్జికం బ్యారేజి నిర్మాణంతో తుంగభద్ర నదిలో జలదోపిడికి సిద్ధమవుతున్నాయి. కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వ నీ టిపారుదల శాఖ మంత్రి బోసరాజు, రాయచూర్ ఎంపి కుమార్ నాయక్ ,కర్నూలు జి ల్లా ఎంపి పంచలింగాల నాగరాజుతోపాటు రెండు రాష్ట్రాల నీటిపారుదల శాఖల అధికారుల మధ్య



మంత్రాలయంలో చర్చలు జరిగాయి. తుంగభద్ర నదీజాలను రెండు రాష్ట్రాల్లోని కర్నూలు, రాయచూర్ జిల్లాల్లో ఉపయోగించుకునేందుకు ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేస్తున్నారు. నదిలో బ్రిడ్జికం రిజర్వాయర్ నిర్మించటం ద్వారా ఎన్ని టీఎంసీల నీ టిని నిలువ చేసుకునే అవకాశాలు ఉన్నా యి, రెండు రా?రష్ట్రాల్లో ఎన్ని లక్షల ఎకరాల కు సాగనీటిని అందించే వీలుంది తదితర వి వరాలపై సమగ్ర సర్వే నిర్వహించనున్నారుతుంగభద్ర నదిపై మంత్రాలయం వద్ద బ్రిడ్జి కం బ్యారేజి నిర్మాణం వల్ల ఆ ప్రభావం తెలంగాణ రాష్ట్ర ప్రాజెక్టులపై పడనుంది. కృ ష్ణాపై తెలుగు రాష్ట్రాల ఉమ్మడి ప్రాజెక్టులుగా ఉన్న శ్రీశైలం , నాగార్జున సాగర్ ప్రాజ్టెలకు కృష్ణానది తర్వాత దాదాపు తుంగభద్ర నదినుంచే అధికంగా నీటి లభ్యత ఉంటుంది. కృ ష్ణానది బేసిన్ పరిధిలో తెలంగాణ , ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలకు జస్టిస్ బచావత్ ట్రిబ్యునల్ కే టాయించిన 811టిఎంసీల నీటి కేటాయింపుల్లో ఏటా 250టిఎంసీలనుంచి 350టిఏసీ ల వరకూ తుంగభద్ర నదిద్వారానే నీటి ల భ్యత ఉంటోంది. మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం, తుమ్మిళ్ల ఎత్తిపోతల ప థకం, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప థకం, శ్రీశైలం ఎడమగట్టు కాలువ పథకం , నాగార్జున సాగర్ ఎడమ కాలువ తదితర వా టి ద్వారా తెలంగాణ రాష్ట్రంలో లక్షల ఎకరాలకు సాగునీరు అందాల్సివుంది. ఇప్పటికే ఈ ప్రాజెక్టులకు కేటాయింపుల మేరకు నిక ర జలాలు కూడా అందటం లేదు. గత ఏడా ది సాగునీటి పారుదల మాట అటుంచి తా గునీటి అవసరాలకు సైతం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కర్ణాటక ప్రభుత్వాన్ని బతిమాలుకోవాల్సివచ్చింది. ఈ పరిస్థితుల్లో తెలంగాణకు ఎగువన ఆంధ్రప్రదేశ్ , కర్నాటక రాష్ట్రా లు తుంగభద్ర పై మరో కొత్త ప్రాజెక్టు నిర్మా ణం చేపడితే ప్రభావం తెలంగాణ రాష్ట్ర రైతాంగం పైనే కాకుండా తాగునీటికోసం అన్ని వర్గాల ప్రజలపైన పడనుంది.

## ఘనంగా గణపయ్య నిమర్జనం



**అగ్నిధార న్యూస్‌మహమ్మదాబాద్:** గండీడ్ మండలం ఆసిరెడ్డిపల్లి గ్రామంలో హనుమాన్ యువజన సంఘం ఆధ్వర్యంలో వెలిసిన గణేషుడు కి ప్రతిరోజూ గణనాథుడికి నిష్ఠతో భక్తిశ్రద్ధలతో పూజలు చేసి 11 వా రోజు నిమర్జనం వేడుకలను గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. హనుమాన్ టెంపుల్ దగ్గర 11 రోజులుగా పూజలందుకున్న గణపయ్య చివరిరోజు ప్రత్యేకమైన పూజలందుకొని గంగమ్మ తల్లి ఒడిలోకి జేరుకున్నాడు. ఈ కార్యక్రమంలో గణేష్ ని యొక్క లడ్డు వేలం పాటలో 51100/- కేసారం సంజీవరెడ్డి పలకడం జరిగింది. పండ్లను అనంత్ రెడ్డి, రాములు, కృష్ణారెడ్డి, భగవంతు రెడ్డి , జాను , ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు పిల్లలు ఉత్సాహంతో పాల్గొన్నారు.

## వంట నూనె ధరలు పెంచవద్దు




నాలుగైదు రోజులుగా వంట నూనెల ధరలు పెరుగుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. నూనె ధరలు పది శాతానికి పైగానే పెరిగినట్టు తెలుస్తోంది. దీంతో వినియోగదారులు నూనెను కొనాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది. ధరలు ఇంకా పెరుగుతాయా? తగ్గే అవకాశం ఉందా? అని వ్యాపారులు కూడా ఆందోళనలో ఉన్నారు. ఇందుకు ప్రధాన కారణం వంట నూనెలపై కేంద్ర ప్రభుత్వం దిగుమతి సుంకం పెంచడమే కారణం. దీంతో దిగుమతులు తగ్గి దేశీయ మార్కెట్లో నూనె ధరలు పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం నూనె ధరలపై సంబంధిత అసోసియేషన్లకు కీలక సూచనలు చేసింది. దిగుమతి సుంకం పరిస్థితిని అదనుగా తీసుకొని వంట నూనెల ధరలు పెంచవద్దని సంబంధిత సంస్థలకు కేంద్రం సూచించింది. తక్కువ సుంకానికి ఇప్పటికే దిగుమతి చేసుకున్న వంట నూనెల నిల్వలు సరిపడా మొత్తం మన వద్ద ఉన్నాయని మోదీ ప్రభుత్వం వెల్లడించింది. మన వద్ద దాదాపు 30 లక్షల టన్నుల స్టాక్ ఉందని, ఈ స్టాక్ మరో 45 నుంచి 50 రోజులకు సరిపోతుందని తెలిపింది. కాబట్టి ధరలు పెంచవద్దని సూచించింది. చౌక దిగుమతుల కారణంగా మన దేశంలో నూనె గింజల ధరలు పడిపోతున్నాయి. దీంతో మన దేశంలోని రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ రైతులకు ప్రయోజనం కలిగించేందుకు కేంద్రం ఇటీవల వంట నూనెలపై దిగుమతి సుంకాన్ని పెంచింది. ముడి పామాయిల్, సోయాబిన్, సన్ ఫ్లవర్ నూనెపై ఇప్పటి వరకు దిగుమతి సుంకం లేదు. అయితే మన రైతులకు ప్రయోజనం చేకూర్చే ఉద్దేశంతో ఈ నూనెలపై దిగుమతి సుంకాన్ని 20 శాతానికి పెంచింది. పామాయిల్, సన్ ఫ్లవర్ ఆయిల్ పై 12.5 శాతం నుంచి 32.5 శాతానికి పెంచింది. వీటిపై అగ్రికల్చర్ సెస్ కూడా వర్తిస్తుంది. ఈ క్రమంలో ధరలు పెరుగుతాయని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి.

## అయోధ్య బాలరాముడికి దుబ్బాక వస్త్రాలతో అలంకరణ

**చేనేత మగ్గంపై నేసిన తెల్లటి వస్త్రాన్ని ఆలయానికి అందించిన దుబ్బాక కంపెనీ**

**ఢిల్లీకి చెందిన ఫ్యాషన్స్ కంపెనీ ద్వారా అందజేత**

**ఈరోజు బాలరాముడిని దుబ్బాక వస్త్రంతో అలంకరించిన అర్చకులు**



అయోధ్య బాలరాముడిని తెలంగాణలోని దుబ్బాకలో తయారైన వస్త్రాలతో అలంకరించారు. సిద్దిపేట జిల్లా దుబ్బాకలో తయారైన చేనేత వస్త్రాన్ని బాలరాముడికి అలంకరించారు. నాలుగు రోజుల పాటు చేనేత మగ్గంపై కార్మికులు లియా లెనిన్ జరీ అంచుతో కూడిన 15 మీటర్ల తెలుపు రంగు వస్త్రాన్ని తయారు చేశారు. ఢిల్లీకి చెందిన ముక్తిర్ ఫ్యాషన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ... దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వస్త్రాలను సేకరించి అయోధ్య బాలరాముడి ఆలయానికి అందిస్తోంది. ఈ కంపెనీ నెలన్నర క్రితం దుబ్బాక హ్యాండ్లూమ్స్ అండ్ హ్యాండీ క్రాఫ్ట్స్ ప్రొడ్యూసర్ కంపెనీని సంప్రదించింది. దీంతో వీరు 15 మీటర్ల తెలుపు రంగు వస్త్రాన్ని సిద్ధం చేసి... ముక్తిర్ ఫ్యాషన్స్ ఇండియాకు అందించారు. దీనిని ఆలయానికి అందించారు. అయోధ్య ఆలయ అర్చకులు ఈరోజు బాలరాముడిని ఈ వస్త్రంతో అలంకరించారు.

## భారత్ నిజాయతీ ఆకట్టుకుంది...

దేశంలో పోషకాహార లోపం సమస్యను పరిష్కరించేందుకు భారత్ చేస్తున్న విశేష కృషిని మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు, దాతృత్వవాది బిల్ గేట్స్ ప్రశంసించారు. భారత్ చర్యలు చాలా ఆకట్టుకుంటున్నాయని, ఈ సమస్యను పారదోలేందుకు దృష్టిపెట్టినందుకు 'ఏ' రేటింగ్ ఇస్తున్నానని ఆయన అన్నారు. ఆదాయ స్థాయిని బట్టి పోషకాహార సూచీలలో ఆశించిన దానికంటే వెనుకబడి ఉన్నామని భారత్ ఒప్పుకుంటోందని, ఈ విధంగా నిజాన్ని అంగీకరించడం, సమస్య పరిష్కారంపై దృష్టి పెట్టడం ఆకట్టుకునే విషయాలని తాను భావిస్తున్నట్టు బిల్ గేట్స్ చెప్పారు. ఇతర దేశాల ప్రభుత్వాల కంటే భారత్ ఈ అంశంపై ఎక్కువ దృష్టి సారించిందని గేట్స్ మెచ్చుకున్నారు. మధ్యాహ్న భోజన విధానాలు, ప్రజా ఆహార విధానాల ద్వారా బలవర్ధకమైన ఆహారాన్ని అందించేందుకు ప్రయత్నిస్తోందని ఆయన ప్రస్తావించారు. సమస్యను పరిష్కరించేందుకు భారత్‌కు ఇప్పటికీ గొప్ప అవకాశం ఉందని, భారత్ కు ఈ విషయంలో తాను 'ఏ' రేటింగ్ ఇవ్వడానికే ఇదే కారణమని పేర్కొన్నారు. గేట్స్ ఫౌండేషన్ 'గోల్ కీపర్స్ రిపోర్ట్-2024' ప్రారంభించిన సందర్భంగా పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఒక ప్రశ్నకు ఈ సమాధానం

# తెలంగాణ అంటేనే త్యాగం, బలిదానం

-మొదటిపేజీ తరువాయి

చారిత్రాత్మక ఘట్టం 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ గడ్డపై ఆవిష్కృతమైంది. ఇది ప్రాంతానికో, ఒక కులానికో, ఒక మతానికో వ్యతిరేకంగా జరిగిన పోరాటం కాదు. ఒక జాతి తన స్వేచ్ఛ కోసం, ఆత్మగౌరవం కోసం రాచరిక పోకడపై చేసిన తిరుగుబాటు. నాటి సాయుధ పోరాటంలో ఎందరో ప్రాణ త్యాగాలు చేశారు. ఆనాటి పోరాటంలో ప్రాణాలు వదిలిన అమరవీరులకు ఈ సందర్భంగా ఘన నివాళి.' అని సీఎం పేర్కొన్నారు.

**'అందుకే ఆ పేరు పెట్టాం'**

'తెలంగాణ ప్రస్థానంలో సెప్టెంబర్ 17 అత్యంత కీలకమైన రోజు. ఈ శుభదినాన్ని ఎలా నిర్వచించుకోవాలన్న విషయంలో ఇప్పటివరకూ భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. కొందరు విలీన దినోత్సవమని, కొందరు విమోచన దినోత్సవమని సంబోధిస్తున్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించాం. లోతైన ఆలోచన తర్వాత 'ప్రజా పాలన దినోత్సవం'గా ఈ రోజును జరుపుకోవడం సముచితంగా ఉంటుందని భావించాం. సెప్టెంబర్ 17, 1948 తెలంగాణ ప్రజలు నిజాం రాచరిక వ్యవస్థను కూలదోసి... ప్రజాస్వామ్య ప్రస్థానానికి నాంది పలికారు. ఇది తెలంగాణ ప్రజల విజయం. ఇందులో రాజకీయాలకు తావులేదు. రాజకీయ ప్రయోజన కోణంలో దీనిని చూడటం అవివేకం అవుతుంది. అందుకే ఆ పేరు పెట్టాం.' అని సీఎం రేవంత్ వివరించారు.

**'ఫామ్ హౌస్ సీఎంను కాదు'**

'ప్రాణ త్యాగాలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో పాలన పారదర్శకంగా ఉండాలి. మేం బాధ్యతలు స్వీకరించిన క్షణం



నుంచి ఆ దిశగానే అడుగులు వేస్తున్నాం. ఉద్యమ కాలంలో తెలంగాణ ఆకాంక్షలను గళమెత్తి వినిపించిన అందెశ్రీ రచించిన "జయ జయహే తెలంగాణ" గీతాన్ని మన రాష్ట్ర అధికారిక గీతంగా ప్రకటించాం. గత పదేళ్లలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను కుక్కలు చింపిన విస్తరిలా తయారుచేశారు. ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టేందుకు యత్నిస్తున్నాం. నా ఢిల్లీ పర్యటనల మీద విమర్శలు చేస్తున్నారు. కాలు కదపకుండా ఇంట్లో సేద తీరడానికి నేనేం ఫాంహౌస్ ముఖ్యమంత్రిని కాదు... పని చేసే ముఖ్యమంత్రిని. ప్రపంచ వేదికపై "ఫ్యూచర్ స్టేట్"గా బ్రాండ్ చేస్తున్నాం. యువత భవితకు పెనుసవాలుగా మారిన మాదక ద్రవ్యాల నియంత్రణ, నిర్మూలన విషయంలో కఠినంగా ఉంటున్నాం. టీ - న్యాబ్ బలోపేతం చేశాం. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో యువతలో నైపుణ్యాలకు పదునుపెట్టి... ఉపాధి, ఉద్యోగ భద్రతకు భరోసా ఇవ్వబోతున్నాం. గత పదేళ్ల పాలకుల పాపంతో ఫ్లడ్స్ సిటీగా దిగజారిపోయింది. వాటి ప్రక్షాళన కోసమే హైడ్రా ఏర్పాటు చేశాం. ఇది ఓ ప్రకృతి యజ్ఞం. ఎందరో మహనీయుల త్యాగఫలం మన తెలంగాణ. పరిపాలనలో, ప్రతి నిర్ణయం సందర్భంలో వారి త్యాగాలు మాకు గుర్తుంటాయి. ఇక తన ఢిల్లీ పర్యటనపై విమర్శలు చేయడాన్ని ఆయన తప్పుబట్టారు. తన స్వార్థం కోసమో, వ్యక్తిగత పనుల కోసమో తాను ఢిల్లీ వెళ్లడం లేదని తెలిపారు. తెలంగాణ హక్కుల సాధన కోసం ఎన్నిసార్లైనా ఢిల్లీ వెళ్తానని రేవంత్ ప్రకటించారు. ఢిల్లీ భారతదేశంలోనే ఉందని, మరో దేశంలో లేదన్నారు. కేంద్రం నుంచి రావలసిన ప్రతి పైసా తెచ్చుకునేందుకు ప్రయత్నిస్తూనే ఉంటానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్‌లో నిర్వహించిన ప్రజాపాలనదిన వేడుకల్లో సీఎం రేవంత్ పాల్గొన్నారు. అక్షరవీరులు ఒకవైపు, సాయుధ యోధులు మరో వైపు సాగించిన పోరాటంలో 76 ఏళ్ల క్రితం హైదరాబాద్ రాజ్యం స్వేచ్ఛ పొందిందని సీఎం రేవంత్ గుర్తు చేసుకున్నారు. ఒక ప్రాంతానికో.. ఒక కులానికో, ఒక మతానికో వ్యతిరేకంగా జరిగిన పోరాటం కాదన్న సీఎం.. సెప్టెంబర్ 17 ను కొంతమంది వివాదాస్పదం చేస్తున్నారన్నారు.లేక్‌సిటీగా ఉన్న హైదరాబాద్ ఫ్లడ్ సిటీగా దిగజారడానికి గత పాలకుల నిర్లక్ష్యమే కారణమని సీఎం రేవంత్ ఆరోపించారు. కేరళలాంటి దుస్థితి హైదరాబాద్‌కు రాకుండా చూసేందుకు హైడ్రా ఏర్పాటు చేశామని ప్రకటించారు. హైడ్రా ఒక పవిత్ర కార్యమని, ఇందులో ఎటువంటి స్వార్థమూ లేదని స్పష్టం చేశారు. హైదరాబాద్ భవిష్యత్‌కు హైడ్రా గ్యారెంటీ ఇస్తుందని, ఇది తన భరోసా అని సీఎం రేవంత్ వెల్లడించారు. సెప్టెంబర్ 17 ఇకపై ప్రజాపాలన దినోత్సవం. తెలంగాణ ప్రజలే ఈ రాష్ట్ర ప్రస్థానానికి నావికులు.' అని సీఎం రేవంత్ పేర్కొన్నారు.

# సన్నాలకు ఫుల్ గిరాకీ

-మొదటిపేజీ తరువాయి

నిర్ణయాలు రైతులకు పెద్ద ఎత్తున లబ్ధి చేకూర్చుతున్నాయి. సన్నరకం వరిసాగు విస్తీర్ణతను పెంచాలన్న లక్షంతో ప్ర భుత్వం రైతులకు బోనస్ ప్రకటించింది. దీంతో రాష్ట్రంలో రైతులు ఈ సారి దొడ్డు రకం ధాన్యం స్థానంలో పెద్ద ఎత్తు న సన్నరకం ధాన్యం పండించేందుకు మొగ్గు చూపారు. రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్ కింద 57లక్షల ఎకరాల విస్తీర్ణంలో వరిసాగు చేయించాలని ప్రభుత్వం ప్రాథమిక లక్ష్యాలను నిర్దేశించుకుంది. అయితే వరినాట్ల సీజన్ ముగింపు ధశకు చేరకుంది. ఇప్పటికే వరినాట్లు 59లక్షల ఎకరాలకు మిం చాయి. ప్రభుత్వ ప్రాథమిక లక్షలో ఇప్పటికే వరిసాగు విస్తీర్ణం 104.52శాతానికి చేరుకుంది. మరో వారం పదిరోజుల్లో వరిసాగు 60లక్షల ఎకరాలకు చేరుకునే అవకాశాలు ఉన్నట్టు వ్యవసాయశాఖ అంచనా వేసింది.రాష్ట్రంలో ఖరీఫ్‌లో సాగు చేసిన వరి ముందస్తుగా నాటు వేసిన ప్రాంతాల్లో అక్టోబర్ చివరి నుంచి వరికోతలు ప్రారంభమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. సన్నరకం ధాన్యానికి పెరిగిన డిమాండ్ నేపథ్యంలో ప్రైవేటు వ్యాపారులు వరికోతలకు ముందుగానే మేల్కొంటున్నారు. రైతులతో ధాన్యం కొనుగోళ్లకు అగ్రిమెంట్లు కుదుర్చుకుని అ డ్వాన్సులు చెల్లించేందుకు సిద్ధపడుతున్నారు. ఇప్పటికే కొ న్ని జిల్లాల్లో క్వింటాలు ధాన్యానికి రూ.2600నుంచి రూ. 2800 చొప్పున ధరతో అగ్రిమెంట్లు చేసుకుంటున్నట్టు స మాచారం. వాతావరణ పరిస్థితలను బట్టి ఎకరానికి ఈ సారి 30క్వింటాళ్ల వరకూ దిగుబడి లభించే అవకాశాలు ఉన్నట్టు ముందస్తు అంచానాలు వేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సన్నరకం ధాన్యానికి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరమీద రూ.500అదనంగా చెల్లిస్తామని ప్రకటించింది. దీంతో ప్రైవేటు వ్యాపారులు సన్నరకం ధాన్యం కోసం ముందుగానే పోటీలు పడుతున్నారు.రాష్ట్రంలో



సాగులోకి వచ్చిన వరిలో 60శాతం మేరకు సన్నరకాలే ఉన్నట్టు అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వం సన్నరకాల ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ధర ప్రకటించటం వరిసాగు రైతుల్లో పెద్ద మార్పునకు బీజం వేసింది. ఈ సారి అధికంగా తెలంగాణ సోన (ఆర్ఎన్ఆర్15048),వరంగల్ సాంబ, వరంగల్ సన్నాలు, సాంబామసూరి(బిపిటి5204)చ జగిత్యాల ,హెచ్ఎంటి ,మార్టూరు సాంబ, ఎంటియు, సోమనాథ్, కరీంనగర్ సాంబ, అజన, ప్రత్యూమ్న, సుంగంధ సాంబ, కేపిఎస్,రాజేంద్రనగర్4, కూరం , సిద్ధి, జేజిఎల్, తదితర33రకాల సన్నవరిని రైతులు సాగు చేశారు. రాష్ట్రంలో అత్యధికంగా నల్లగొండ జిల్లాలో ఈ సారి 4.75 లక్షల ఎకరాల్లో వరినాట్లు పడ్డాయి.నిజామబాద్ జిల్లాలో 4.29లక్షల ఎకరాలు, సూర్యాపేట జిల్లా 3.34లక్షల ఎకరాలు. సిద్దిపేట జిల్లాలో 3.41లోల ఎకరాలు, కామారెడ్డిజిల్లాలో 3.11లక్షల ఎకరాలు, జగిత్యాల జిల్లాలో 3లక్షలు, మెదక్‌లో 2.81లోలు, కరీంనగర్‌లో 2.73లక్షలు సాగులోకి వచ్చాయి. రాష్ట్రంలోని మిగిలిన జిల్లాల్లో కూడా గత ఏడాది ఖరీఫ్‌కంటే ఈ సారి ఖరీఫ్‌లో సన్నరకం వరిసాగువైపే రైతులు మొగ్గు చూపారు.

# అబద్ధాల పునాదులపై ఏర్పడిందే కాంగ్రెస్ సర్కారు..

-మొదటిపేజీ తరువాయి

తీసిందని ప్రచారం చేయడం సీఎంగా మీకు తగునా? ఇది పాపం కాదా? అంటూ ధ్వజమెత్తారు. కేవలం అప్పుల గురించి మాట్లాడున్నారని.. కానీ 9ఏండ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే తలసరి ఆదాయంలో అగ్రస్థానంలో నిలిచిన విషయాన్ని ఎందుకు చెప్పరు నిలదీశారు. ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా మంచినీళ్లు అందించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్న విషయాన్ని ఎందుకు చెప్పరు. తలసరి విద్యుత్ వినియోగంలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో ఉన్న విషయాన్ని ఎందుకు చెప్పరు? అప్పులను మూలధనంగా మార్చి తెలంగాణకు తరగాని ఆస్తిని సృష్టించామన్న విషయాన్ని ఎందుకు చెప్పరు? ప్రశ్నించారు. రాష్ట్రం దివాళా తీసిందన్న మీ మాటలు విని పెట్టుబడులు పెట్టడానికి ఎవరైనా వస్తారా? రాజకీయ కక్షల కోసం రాష్ట్ర భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తారా? భావి తరాలకు శిక్ష వేస్తారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

డొల్ల కంపెనీల్లో బోగస్ పెట్టుబడులు పెట్టినంత ఈజీ కాదు విదేశాలకు వెళ్లి ఇక్కడి డొల్ల కంపెనీల్లో బోగస్ పెట్టుబడులు పెట్టినంత సులువు కాదు రాష్ట్ర ప్రతిష్టను కాపాడటం అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై మీ బాధ్యత లేని వ్యాఖ్యలతో ఇప్పటికే పలు కంపెనీలు ఇతర రాష్ట్రాలకు తరలివెళ్లాయని.. మీ అనాలోచిత చర్యలతో రియల్ ఎస్టేట్ కుదేలైందని.. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఎప్పుడూ అగ్రస్థానంలో ఉండే తెలంగాణ, మీ పాలనలో టాప్ పది స్థానంలో కూడా స్థానం దక్కించుకోలేక పోయిందన్నారు. దీనికి మీ దివాళాకోరు వ్యాఖ్యలు, చేతగాని తనం కారణం కాదా? అంటూ నిలదీశారు. రాజకీయ కక్ష సాధింపు కోసం రాష్ట్ర ప్రయోజనాలను సైతం పణంగా పెట్టే గొప్ప ముఖ్యమంత్రిగా చరిత్రలో నిలిచిపోతారన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధిలో నడపడమంటే చిల్లర మల్లర వ్యాఖ్యలు చేయడం, ప్రతిపక్షాల మీద నోరు పారేసుకోవడం కాదన్నారు. ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అని.. రాష్ట్ర ప్రతిష్టను, గౌరవాన్ని మరింత పెంచే విధంగా వ్యవహరించండి అంటూ హితవు పలికారు. ఇది మీకే కాదు, రాష్ట్ర భవిష్యత్తుకు కూడా మంచిదన్నారు. రాష్ట్ర అప్పులపై మీకు అవగాహన కల్పించేందుకు మరోసారి వాస్తవాలను మీకు పంపిస్తున్నానని.. చదువుకొని, అధికారులతో సమీక్షించుకోవాలని కోరారు. దయచేసి తెలంగాణను అప్పుల రాష్ట్రంగా చిత్రీకరించవద్దని, ప్రతిష్ఠ దిగజార్చవద్దని తెలంగాణ ప్రజల పక్షాన కోరుతున్నానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అప్పును తెలివిగా బీఆర్ఎస్ ఖాతాలో వేశారు.. సర్కారుపై హరీశ్‌రావు విమర్శలు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న అప్పును తెలివిగా బీఆర్ఎస్ ప్రభుత్వ ఖాతాలో వేశారని రేవంత్‌రెడ్డి సర్కారుపై మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. మెదక్‌లో ఆయన మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందంటూ సీఎం రేవంత్, కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని ఆయన ఖండించారు. ఈ సందర్భంగా తెలంగాణ అప్పులు- వాస్తవాలను మరోసారి ప్రభుత్వం తీసుకు వెళ్లారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. డిసెంబర్ 23న విడుదల చేసిన శ్వేతపత్రంలో నాలుగు రకాల అప్పులు చూపించారని.. రెండు రకాల అప్పులు ప్రభుత్వం చెల్లించాల్సిన అవసరం లేదని, శ్వేత పత్రలో క్లియర్‌గా మెన్షన్ చేశారన్నారు. మీరు ఇచ్చిన శ్వేతపత్రంలోనే గవర్నమెంట్ హామీలేనివి, గవర్నమెంట్ కట్టనివి రూ.59,414 కోట్లు అని చెప్పారని గుర్తు చేశారు. గవర్నమెంట్ హామీ ఉండి, గవర్నమెంట్ కట్టాల్సిన అవసరం లేనివి రూ.95,462కోట్లు అని చెప్పారని.. అంటే ప్రభుత్వం కట్టాల్సిన అవసరం లేని అప్పులు 1,54,876కోట్లు అని గుర్తు చేశారు. సీఎం చెప్పిన రూ.6,71,757 కోట్ల అప్పుల నుంచి గవర్నమెంట్ కట్టాల్సిన అవసరం లేని రూ.1,54,876 కోట్లను తీసేస్తే మిగిలిన అప్పు రూ.5,16,881 కోట్లు మాత్రమేనన్నారు. ప్రభుత్వం శ్వేతపత్రంలో రాష్ట్రం ఏర్పడే నాటికి రూ.72,658 కోట్ల అప్పు తెలంగాణకు గత ప్రభుత్వాల నుంచి సంక్రమించింది అని చెప్పారని.. రూ.5,16,881 కోట్ల ప్రభుత్వం కట్టాల్సిన అప్పు నుంచి వారసత్వంగా వచ్చిన రూ.72,658 కోట్ల అప్పును తీసివేస్తే రూ.4,44,223 కోట్ల అప్పు ఉంటుందన్నారు. తెలంగాణ ఏర్పడక ముందు ఎస్పీవీ (స్పెషల్ పర్పస్ వెహికిల్స్)ల ద్వారా గత ప్రభుత్వాలు చేసిన అప్పు రూ.11,609కోట్లు అని తెలిపారు. ఈ మొత్తాన్ని కూడా రూ.4,44,223 కోట్ల నుంచి తీసివేస్తే.. రూ.4,32,614 కోట్లు మిగులుతుందన్నారు. శ్వేతపత్రంలో ఎఫ్ఆర్‌బీఎం అప్పులు మార్చి 31, 2024 వరకు ఉన్న బడ్జెట్ ఎస్టిమేట్స్‌ను తీసుకున్నారని.. శ్వేతపత్రం డిసెంబర్‌లోనే విడుదల చేశారనేది మనందరికీ తెలిసిందేనన్నారు. ఈ శ్వేతపత్రంలో తెలివిగా కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న రూ.6,115 కోట్ల అప్పును బీఆర్ఎస్ ప్రభుత్వంలో జమ చేశారని.. కాంగ్రెస్ తీసుకున్న రూ.6,115 కోట్లను.. రూ.4,32,614 నుంచి తీసివేస్తే రూ.4,26,499 కోట్ల అప్పు మిగులుతుందన్నారు. అంటే తొమ్మిదిన్నరేళ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పు రూ.4,26,499 కోట్లు మాత్రమేనన్నారు. కానీ, పదే పదే రూ.6,71,757 కోట్లు అని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ రూ.4.26 లక్షల కోట్లలో ఉదయం స్కీం రూ.9వేల కోట్లు, 2019-20 15వ ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్లను కేంద్ర ప్రభుత్వం చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పు రూపంగా రూ.2,459కోట్ల అప్పు తీసుకోవాల్సి వచ్చిందన్నారు.

## త్వరలో అన్ని గ్రామాలకు ఇంటర్నెట్ సదుపాయం



**కరీంనగర్ :** కేంద్ర ప్రభుత్వ సహకారంతో త్వరలో రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు ఫైబర్ నెట్‌వర్క్ అందుబాటులోకి తెచ్చి ఇంటర్నెట్ కనెక్షన్ల సదుపాయం కల్పిస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మంగళవారం కరీంనగర్‌లో ప్రజాపాలన దినోత్సవంలో పాల్గొన్న అనంతరం స్థానిక ఆర్అండ్‌బీ గెస్టు హౌస్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు ఫైబర్ నెట్‌వర్క్‌ని విస్తరించి 20 ఎంబీ ఇంటర్‌నెట్ కనెక్టివిటీ సదుపాయాన్ని అందించాలని ఐటీ శాఖ కృషి చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సూచన మేరకు రాష్ట్రంలోని సంగారెడ్డి జిల్లా సంగుపేట, నారాయణపేట జిల్లా మద్దూరు, పెద్దపల్లి జిల్లా అడవి శ్రీరాంపూర్ గ్రామాలను పైలెట్‌గా ఎంపిక చేసుకున్నామని, ఈ గ్రామాల్లో పూర్తి స్థాయిలో నెట్‌వర్క్ విస్తరిస్తున్నామని చెప్పారు. ఈ ఫైలెట్ గ్రామాల్లో ప్రధానంగా కేబుల్ టీవీ సర్వీస్, కేబుల్ వర్చువల్ డెస్క్‌టాప్ కనెక్టివిటీ, 20 ఎంబీ అన్‌లిమిటెట్ ఇంటర్‌నెట్ కనెక్టివిటీ, టెలిఫోన్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. అదనంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ఈ మూడు గ్రామాల్లో 360 డిగ్రీస్‌లో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌ను ఉపయోగించి సీసీ కెమెరాలు అమర్చుతున్నామన్నారురెండు నెలల్లో పైలెట్ ప్రాజెక్టు పూర్తి చేసి అక్కడ ఎదురయ్యే మంచి చెడులను, సాంకేతిక పరమైన లోపాలను గుర్తించి, ఇంకా ఎలాంటి సదుపాయాలు కల్పిస్తే బాగుంటుందా అనే విషయాలను పరిశీలిస్తున్నామన్నారు.

## పొలిటికల్ ఎపిసోడ్‌ను టర్న్‌చేసుకునే ప్రయత్నం

**హైదరాబాద్ :** కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య యుద్ధంలో బీజేపీ ఎంట్రీ తెలంగాణ పాలిటిక్స్‌లో రకరకాల అనుమానాలకు తెరలేపింది. పార్టీ ఫిరాయింపుల ఎపిసోడ్‌లో ఇద్దరు ఎమ్మెల్యేల గొడవ హాట్ హాట్‌గా సాగుతుండగా, ఈ రగడకు ఓ మంత్రి కారణమనే అర్థం వచ్చేలా ట్వీట్ చేసిన బీజేపీ వివాదాన్ని ఇంకో టర్న్ తిప్పింది. ఆ రెండు పార్టీల మధ్యలోకి బీజేపీకి ఎందుకొచ్చింది..? రాష్ట్ర మంత్రిని ఎందుకు టార్గెట్ చేసింది? పొలిటికల్ ఎపిసోడ్‌ను తనవైపు టర్న్‌చేసుకునే ప్రయత్నమా?పార్టీ ఫిరాయింపులు.. వలస ఎమ్మెల్యేల అనర్హతపై మూడు రోజులుగా జరుగుతున్న రచ్చను బీజేపీ మరో మలుపు తిప్పిందంటున్నారు. ఈ ఎపిసోడ్‌లో తమ పార్టీ వెనకబడిందనే ఆలోచనతో ఉన్న కమలనాథులు? ఎమ్మెల్యేల రగడలోకి తాము ఎంట్రీ ఇవ్వడంతోపాటు కాంగ్రెస్‌లోని సీనియర్ నేతలను లాగడమే రాజకీయంగా ఇంట్రెస్టింగ్‌గా మారింది.రెండు పార్టీల మధ్య రాజకీయ గొడవలో బీజేపీ జోక్యం చేసుకోవడంపైనే రకరకాల చర్చ జరుగుతుండగా, అందులోకి కాంగ్రెస్ మంత్రులను ఇన్వాల్వ్ చేయడం వెనుక అసలు ఉద్దేశమేంటని నేతలు ఆరా తీస్తున్నారు. ఎవరి మేలు కోరి బీజేపీ ఇలాంటి స్కెచ్ వేసింది? మూడు రోజుల రచ్చలో తమ పార్టీ చర్చ లేదనే ఆలోచనతోనే ఎంట్రీ ఇచ్చిందా? లేక ఇంకేమైనా కారణాలు ఉన్నాయా? అనేది ఎవరికీ అంతుచిక్కడం లేదు.రాష్ట్ర బీజేపీలో కొందరు పెద్దలకు.. కాంగ్రెస్ ప్రభుత్వంలోని కీలక నేతలకు మధ్య సత్సంబంధాలు ఉన్నాయనే ప్రచారం ఉంది. ఈ ప్రచారానికి తగ్గట్టే కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ మెతక వైఖరి వహిస్తుందని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. ఇదే సమయంలో బీఆర్ఎస్, బీజేపీ మధ్య అవగాహన ఉందని కాంగ్రెస్ విమర్శలు గుప్పిస్తోంది. ఇలా ప్రతి పొలిటికల్ ఇష్యూలోనూ మూడు పార్టీల మధ్య విమర్శలు, ప్రతివిమర్శలు వినిపించేవి. ఐతే తాజా పొలిటికల్ రచ్చలో ఎక్కడా బీజేపీ పాత్ర కనిపించలేదు.అసలు ఆ పార్టీ నేతల మాట్లాడేందుకు కూడా చాన్స్ దక్కలేదు. ఈ పరిస్థితుల్లో పొలిటికల్‌గా తమ పార్టీ ఉనికిని చాటుకోవాలని డిసైడ్ అయిన కమలనాథులు?. ఇష్యూని డైవర్ట్ చేసేలా ప్లాన్ చేశారంటున్నారు. అందుకే బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి వెనుక కాంగ్రెస్ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఉన్నారనే ఆలోచన కల్పించేలా ఎక్స్‌లో ట్వీట్ చేశారు కమలనాథులు. బీజేపీ అధికారిక ఖాతాలోనే ఈ ట్వీట్ చేయడం ద్వారా మూడు రోజులుగా కొనసాగుతున్న రచ్చ తనవైపు టర్న్ అయ్యేలా చేశారు బీజేపీ నేతలు. తమ పార్టీ ఉనికి చాటుకునే ప్రయత్నంలో బీజేపీ నేతలు రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌ను ఎందుకు టార్గెట్ చేశారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాంగ్రెస్ పార్టీలో గ్రూపు రాజకీయాలకు బీజం వేయాలనే ఆలోచనతోనే బీజేపీ ఈ విధంగా ట్వీట్ చేసిందని హస్తం పార్టీ నేతలు విమర్శలు చేస్తున్నారు. అయితే ఇందుకోసం మంత్రి ఉత్తమ్‌ను ఎంచుకోవడమే ఎవరికీ అంతుచిక్కడం లేదు. మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి బంధుత్వాన్ని రాజకీయాలకు ముడిపెట్టడమేంటని కాంగ్రెస్ ప్రశ్నిస్తోంది.వచ్చే ఎన్నికల నాటికి తెలంగాణలో బలపడి ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగాలని ప్లాన్ చేస్తున్న బీజేపీ? ఆ స్థాయిలో పనితీరు కనబరచడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి కేంద్ర మంత్రిగా ఉండటంతో ఎక్కువగా రాష్ట్ర రాజకీయాలపై దృష్టి పెట్టలేకపోతున్నారు. దీంతో బీజేపీ నేతలు ఎవరికివారే యమునా తీరే అన్నట్లు వ్యవహరిస్తున్నారు. ఎంపీలు ఈటల రాజేందర్, రఘునందన్‌రావు వంటివారు అప్పుడప్పుడు రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూ తామున్నామనే భావన కల్పిస్తున్నా.. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంపై పోరాడిన స్థాయిలో ఇప్పుడు పోరాడటం లేదని అంటున్నారు.దీంతో ఎమ్మెల్యేల రగడలోకి ఉద్దేశపూర్వకంగా బీజేపీ చొరబడిందని అంటున్నారు. ఇందుకోసం రాష్ట్రంలోని సీనియర్ మంత్రిని లక్ష్యంగా చేసుకుంటే? ఇష్యూలోని సీరియస్‌నెస్ పెంచొచ్చని ప్లాన్ చేసివుంటుందని అంటున్నారు. ఇక బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డితో ఉత్తమ్‌కు బంధుత్వం ఉండటం వల్ల ఆయనను టార్గెట్ చేయడం ద్వారా రెండు పార్టీలను ఇరుకన పెట్టొచ్చని బీజేపీ వ్యూహం పన్నిందని అంటున్నారు. అనుకున్నట్లే పొలిటికల్ సర్కిల్స్‌లో చర్చ జరుగుతున్నప్పటికీ అది బీజేపీనే ఇబ్బందుల్లోకి నెట్టిందనే చర్చ సాగుతోంది. కాంగ్రెసులోని మరెవరికోసమో ఉత్తమ్‌ని బీజేపీ టార్గెట్ చేసిందనే గుసగుసలు ఆ పార్టీలోనే వినిపిస్తున్నాయి. మరోవైపు బీజేపీ ట్వీట్ తో ఆత్మరక్షణలో పడిన కాంగ్రెస్ ఎలాంటి ఎదురుదాడి చేస్తుందనేది చూడాల్సివుంది.

## గులాబీలో హరీష్ రావుకు కీలక బాధ్యతలు

**హైదరాబాద్ :** అధికారం కోల్పోయాక బీఆర్ఎస్‌లో సమీకరణలు పూర్తిగా మారిపోతున్నాయి. ఉద్యమకాలం నుంచి మొన్నటి లోక్‌సభ ఎన్నికల వరకు కారుని పరుగులు పెట్టించిన కేసీఆర్.. స్టీరింగ్ వదిలేసి ఫాంహౌస్‌కి పరిమితమయ్యారు. అప్పట్లో చిన్నబాస్‌గా ఫోకస్ అయిన కేటీఆర్ ప్రెస్‌మీట్లు, సోషల్‌మీడియా పోస్టులతో సరిపెట్టేస్తున్నారు. సరిగ్గా ఇలాంటి పరిస్థితుల్లో హరీష్‌రావు దూకుడు గులాబీశ్రేణుల్లో జోష్ నింపుతోంది. గులాబీ పార్టీకి అన్నీతానే అయినట్లు వ్యవహరిస్తున్న హరీష్‌రావును ప్రశంసలతో ముంచెత్తుతూ ఆయన అభిమానులు సోషల్ మీడియాలో చేస్తున్న హడావుడితో గులాబీ బాస్ ఇక రిటైర్ మెంట్ తీసుకున్నట్లేనా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.పాడి కౌశిక్‌రెడ్డి ఎపిసోడ్లో నేను సైతం అంటూ ఎంటర్ అయి సైబరాబాద్ సీపీ కార్యాలయం ముందు ఆందోళన చేసిన తన్నీరు హరీష్‌రావుని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆ టైంలో జరిగిన తోపులాటలో ఆయన గాయపడ్డారు. సదరు వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. హరీష్ అభిమానులు దాన్ని లైకులు, షేర్లతో వైరల్ చేస్తున్నారు.పోరాటం మన వారసత్వమని మరవకు సోదర.. థాంక్యూ రేవంత్.. మళ్లీ ఉద్యమం చేసే అవకాశం మా యువతకు ఇచ్చావ్.. మీడియా, సోషల్ మీడియా అంతగా లేనప్పుడే ఉద్యమాన్ని ఉరకలెత్తించినం. ఇప్పుడు అన్ని ఉన్నాయి. చూస్కో మళ్ల.. ఆగం ఐతున్న మా రాష్ట్రం కోసం తెలంగాణ పట్ల ప్రేమ ఉన్న ప్రతీ యువత కదులుతం.. అంటూ హరీష్‌రావుకి సంఘీభావం ప్రకటిస్తున్నారు.తెలంగాణ ఉద్యమ కాలం నాటి వేడి గుర్తొచ్చే బ్యాక్‌గ్రౌండ్‌తో హల్‌చల్ చేస్తున్న ఆ వీడియోని చూస్తూ బీఆర్ఎస్‌లోని సీనియర్లు, ఉద్యమకారులు ఉద్యమకాలం నాటి రోజులు గుర్తుచేసుకుంటున్నారు.

## సంపాదకీయం

# నీటి పరిరక్షణ సామాజిక బాధ్యత

నీరు ప్రకృతిలో ఉన్న సమస్త జీవులకు ప్రాణాధారము. ప్రకృతి సమస్త జీవులకు ప్రసాదించిన ఒక అపరూపమైన పదార్థము. మనిషి జీవించడానికి గాలి ఎంత అవసరమో నీరూ అంతే అవసరం. నీరే లేకపోతే పచ్చని చెట్లు, పారే నదులు, జీవులు, మహాసముద్రాలు ఏమీ ఉండవు. ఇవేమీ లేకుండా ఎండిపోయిన మట్టి గడ్డలా ఉంటుంది భూమి. భూమిమీద వృక్షాలు, జంతువులు, మానవాళి మనుగడకు, వాటి పెరుగుదలకు గాలి తరువాత ముఖ్యమైనది నీరు. అంతటి అమూల్యమైన నీటి విలువను తెలుసు కోడానికి, దానిని వృథా చేయకుండా అవగాహన కల్పించడానికి ఉద్దేశించి ప్రపంచ నీటి పర్యవేక్షణ దినోత్సవం ప్రతి సంవత్సరం సెప్టెంబరు 18న నిర్వహించ బడుతుంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న నీటి వనరులను పరిరక్షించడంలో ప్రజలకు అవగాహన పెంపొందించడం ఉద్ధేశ్యంతో ఈ దినోత్సవం జరుప బడుతుంది. 2003లో అమెరికా యొక్క క్లీన్ వాటర్ ఫౌండేషన్ (ఎసిడబ్ల్యుఎఫ్) ప్రపంచ విద్యా కార్యక్రమంలో భాగంగా ప్రపంచ నీటి పర్యవేక్షణ దినోత్సవాన్ని ఏర్పాటు చేసింది. దేశాలలోని నీటి వనరులను పునరుద్ధరించడానికి, రక్షించడానికి 1972, అక్టోబరు 18న యునైటెడ్ స్టేట్స్ దేశంలో ప్రవేశపెట్టిన పరిశుభ్ర నీటి చట్టం వార్షికోత్సవానికి గుర్తుగా ఒక నెలరోజుల ముందుగా సెప్టెంబరు 18న ఈ దినోత్సవం జరపాలని నిర్ణయించారు. భారత్‌లో సింధు నాగరికత, ఈజిప్టులో నైలు నది నాగరికత ఇలా ప్రపంచ నాగరికతలు నదీ తీరాలు, నీటి వనరులకు సమీప ప్రాంతంలో విలసిల్లాయి. మన చరిత్రంతా జలవనరుల తోనే ముడిపడి ఉంది. నీటిని పరిరక్షించు కోవాలనే నినాదాన్ని ప్రాచీన నాగరికతలు వెల్లడించాయి. భారతీయులకు నీటి విలువ తెలుసు కనుకే నదులను పూజించే ఆచారం ఉంది. నీటిని పూజించి, నదులకు, చెరువులకు, జలాశయాలకు హారతులిస్తారు. నారం అంటే నీరు. నీటిలో ఉంటాడు కాబట్టి శ్రీమహావిష్ణువుకు నారాయణుడు అని పేరు. నీటినే రూపంగా స్వీకరించి విష్ణువు నీటి విలువను చెప్తున్నాడు. శివుడు ఏకంగా గంగను తన తలపై ధరించి గంగాధరుడయ్యాడు. నీటిని వృధా చేయడం సృష్టికి, భగవత్తత్వానికి, సమస్త ప్రాణకోటికి వ్యతిరేకమని పురాణాలు, ప్రాచీన గ్రంధాలు స్పష్టం చేస్తున్నాయి. నీరు మూడు రూపాలలో... ఘన రూపం అంటే మంచు గడ్డల రూపంలోను, ద్రవ రూపం, సముద్రాలు, నదులు, తటకములు మొదలగునవి, వాయు రూపంలో భూమండలం పై 71 శాతానికి పైగా ఆవరించి ఉంది. క్రొత్త క్రొత్త సమ్మేళన పదార్థముల తోను, విష పూరిత రసాయన పదార్థాల తోను నీరు కలుషిత మౌతున్నది. అలా కలుషితమైన జలము జల చక్రము ద్వారా తిరిగి ఆవిరి రూపం ధరిస్తుంది. ఈ క్రమంలో ఆ జలం తనలోని ఇతర కలుషిత పదార్థములను, అనగా రసాయన పదార్థములను కూడా కలుపుకొని వాయు రూపంలో మేఘాలుగా మారి అక్కడి వాతావరణం అనుకూలించ గానే ద్రవించి తిరిగి వర్ష రూపంలో తిరిగి భూమిని చేరుతున్నది. ఆ కలుషిత మేఘాలు వర్షించినపుడు రంగులలో వర్షము కురవడము, ఆమ్ల వర్షాలు కురవడము సర్వ సాధారణము. దాంతో ప్రకృతికి అపార నష్టము జగురుతున్నది. జీవ వ్యవస్థలో నీరు మంచి ద్రావణి, ఇందులో చాలా వరకు లవణాలు కరుగుతాయి. అందుకే దాన్ని విశ్వవ్యాప్త దావణి అంటారు. ఇంచుమించు అన్ని జీవ రసాయనాలు నీటిలో కరుగుతాయి. ఇందువల్ల నీరు జీవ పదార్థాల రవాణాకు తోడ్పడుతుంది. నీటి ఎద్దడిని ప్రపంచంలో 80 దేశాలు ఎదుర్కొంటున్నాయి. గొంతు తడుపుకునే చుక్క నీటికోసం మైళ్లకు మైళ్లు నడిచి పోవాల్సిన పరిస్థితిలో కూడా ప్రజలు ఉన్నారు. మంచి నీల్లు దొరకక కుంటల్లో, గుంటల్లో అడుగు బొడుగు మురికి నీటినే తాగాల్సిన దుస్థితిలో ఎంతో మంది ఉన్నారు. వేసవిలో చాలా చోట్ల నీటి కొరత మూలంగా, కనీసం తాగు నీరు దొరకక ఎంతో మంది బిందెలతో బహు దూరం కిలో మీటర్ల వరకు నడిచి వెల్లి త్రాగు నీటిని తెచ్చుకునే అనివార్య పరిస్థితులను చూస్తూనే ఉన్నాం. మంచినీటి కంటే సముద్రపు నీరు చాలా ఎక్కువ పరిమాణంలో ఉంది. మనం నివసించే భూగోళంలో ఉన్న నీటి వనరులలో 99% ఉన్నది ఉప్పునీరే. ఇది 97% సముద్రాల్లోనే ఉంది. మిగతాది నదులు, చెరువుల్లో ఉంది త్రాగడానికి పనికొచ్చే నీరు 1% మాత్రమే. ఇందులో చెరువుల్లో 0.86%, నదుల్లో 0.02% ఉండగా మిగిలినవి భూగర్భ జలాలు. ప్రపంచ వ్యాప్తంగా త్రాగడానికి ఉపయోగపడే నీరు 0.3% మాత్రమే. నీటితో జీవం అంకురించింది. ప్రకృతి మనుగడ నీటితోనే కొనసాగుతోంది. జీవవైవిధ్య పరిరక్షణ. జీవం జలంతోనే సాధ్యమవుతుంది. ఇవన్నీ తెలిసినా..నీటిని వృధా చేస్తున్నాం..నీటి వనరుల్ని వ్యర్థాలతో కలుషితం చేస్తున్నాం. ప్రపంచంలో కోట్లాది మంది తాగడానికి నీరు లేక దాహంతో అల్లాడి పోతుంటే..మనకు అందుబాటులో ఉన్న నీటిని వృధా చేస్తున్నాం. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే..2050 నాటికి ఈ భూమ్మీద తాగడానికి పుష్కలమైన నీరు ఉండనే ఉండదని. ప్రజలు స్నానాలు చేయడం మానేసి శరీరానికి రసాయనిక లేపనాలు రాసుకుంటారనీ..(కెమికల్ బాత్) వాటితోనే స్నానాలు చేస్తారనీ..దేశ సరిహద్దుల్లో కాపలా కాయాల్సిన సైనికులు నీటి వనరుల చుట్టు కాపలా కాసా పరిస్థితి ఉంటుందని.. తలంటు కోవడానికి నీరు సరిపోక ప్రజలందరూ బోడి గుండుతో జీవిస్తారనీ, స్త్రీ పురుషులందరూ రోజు తల షేవ్ చేసుకునే పరిస్థితి వస్తుందని దివంగత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వ్యాఖ్యానించారంటే పరిస్థితిని ఎలా ఉంటుందో అంచనా వేయొచ్చు. నీటి సంరక్షణ చర్యల్లో భాగంగా.. ఉన్న నీటిని సద్వినియోగం చేసు కోవడం, వృథాను అరికట్టడం, పొదుపుగా వాడటం, పునర్వి నియోగం..తదితరాలన్నింటికీ ప్రాధాన్య మివ్వాలి.

## మారిషస్ దీవిలో భారత సంతతి

# శివసాగర్ రాంగులామ్

ప్రపంచ దేశాలలో భారత కుటుంబాల మూలాలుగల వారు ఎందరో ఉన్నారు. దేశం నుండి వలస వెళ్ళి, పలు దేశాలలో రాజకీయాలలో రాణిస్తూ వివిధ పదవులు పొందిన, పొందుతున్న వారెందరో ఉన్నారు. అయితే ఒక దేశ రాజకీయాలను ప్రభావితం చేసి, రాజకీయాలను శాసించే స్థాయికి ఎదిగి, ఆ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి, విజయం సాధించి, దేశ తొలి ప్రధాని పదవిని పొందడం సామాన్య విషయం కానేకాదు. అలాంటి నేపథ్యం కలిగిన మహోన్నత వ్యక్తిగా చరిత్ర పుటల కెక్కిన అరుదైన, అపూర్వమైన, అనితర సాధ్యమైన ఘనత శివసాగర్ కే దక్కింది. మారిషసు ఆఫ్రికా ఆగ్నేయ తీరంలో 65 కి.మీ (40 మై) పొడవు, 45 కి.మీ (30 మై) వెడల్పు ఉంటుంది. ప్రారంభంలో డచ్చి కాలనీ (1630-1710) తరు వాత ఫ్రెంచి కాలనీ (1715 -1810)గా ఉండి తరువాత బ్రిటిషు కాలనీగా మారి 1968 వరకు బ్రిటిషు ఆధీనంలో ఉండి తరు వాత స్వతంత్రం పొందింది. శివసాగర్ రాంగులామ్...మారిషస్ దేశపు అగ్ర రాజకీయ నాయకులు, స్వాతంత్ర్య సమర యోధులు, మానవతావాది. బ్రిటీష్ వలసపాలన నుంచి మారిషస్ ను విముక్తం చేసే ఉద్యమానికి నాయకత్వం వహించడంతో ఆయనను మారిషస్ జాతిపితగా భావిస్తూంటారు. అలాంటి మారిషస్ కు శివసాగర్ తొలి ముఖ్య మంత్రిగా, ప్రధాన మంత్రిగా పని చేశారు. మారిషస్ కు గవర్నర్ జనరల్ గానూ పని చేశారు. శివసాగర్ రాంగులామ్ మారిషస్ కు చెందిన భారత సంతతి వ్యక్తి. ఆయన తండ్రి మోహీత్ రాంగులామ్ బీహార్ కు చెందిన హరిగావ్ నుంచి మారిషస్ కు వలస వెళ్ళారు. మోహీత్ మారిషస్ లో కార్మికునిగా, మేస్త్రీగా పనిచేసేవారు. ఆయన బాస్మతీ రాంచరణ్ ని వివాహం చేసుకాగా, వారికి 1900 సంవత్సరంలో సెప్టెంబర్ 18న శివసాగర్ రాంగులామ్ జన్మించారు. శివసాగర్ మాతృభాష భోజ్ పురి కాగా హిందీ, సంస్కృతం వంటి భారతీయ భాషల్లో లోతైన అభినివేశం ఉండేది. హిందూ పురాణాలు, భారతీయ సంస్కృతి తదితర అంశాలపై ఆసక్తి, అవగాహన ఉండేది. పేద కుటుంబంలో జన్మించినా కష్టించి చదివి ఇంగ్లండు వెళ్ళి వైద్య విద్యను అభ్యసించి డాక్టర్ అయ్యారు.



ఇంగ్లాండులో ఉండగా 1932లో రౌండు టేబులు సమావేశాలకు వచ్చిన మహాత్మా గాంధీని కలిశారు. మహాత్మాగాంధీ ఆయనను చాలా ప్రభావితం చేశారు. అలాగే జవహర్‌లాల్ నెహ్రూ, రాస్ బిహారి బోస్ వంటివారితో కూడా సన్నిహిత సంబంధాలు ఉండేవి. 1935లో రాంగులామ్ ఇంగ్లాండు నుండి మారిషస్ చేరుకున్నారు. అప్పటికే స్వాతంత్ర్య సముపార్జన గురించి ఆలోచనలు చేసిన రాంగులామ్ స్వదేశానికి తిరిగి వచ్చాక స్వాతంత్ర్యోద్యమానికి నాయకత్వం వహించారు. 1949లో మారిషస్ పార్లమెంట్ ఎన్నికల్లో ఆయన నాయకత్వం వహించిన లేబర్ పార్టీ విజయం సాధించింది. 1968లో మారిషస్ కు బ్రిటీష్ వలసపాలన నుంచి స్వాతంత్ర్యం లభించింది. శివసాగర్ రాంగులామ్ సుదీర్ఘ పోరాటం ఫలితంగానే మారిషస్ కు స్వాతంత్ర్యం లభించిందని చాలామంది చరిత్రకారులు, జనం భావిస్తూంటారు. శివసాగర్ రాంగులామ్ మారిషస్ ప్రజాదరణతో జాతి పితగా పేరొందారు. స్వాతంత్ర్య స్థితిగతులు ఏర్పడుతూండగా 1961లోనే శివసాగర్ మారిషస్ తొలి ముఖ్యమంత్రి అయ్యారు. ఆ పదవిలో 1968 వరకూ కొనసాగారు. దేశంలోని అన్ని వర్గాలను సమీకరించి అఖిల పక్ష ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తారన్న నమ్మకాన్ని కలోనియల్ ఆఫీస్ ఆయనపై పెట్టుకుంది, ఆ క్రమంలోనే 1965లో నైట్ హుడ్ గౌరవాన్ని పొందారు. 1968లో మారిషస్ కు స్వాతంత్ర్యం వచ్చాక ప్రధాన మంత్రి పదవిలో కొనసాగారు. 1968 నుంచి 1982 వరకూ వరుస ఎన్నికలను ఎదుర్కొంటూ సంకీర్ణ ప్రభుత్వాలను నిలబెట్టుకుని ప్రధాన మంత్రిగా సుదీర్ఘకాలం కొనసాగారు. 1982 సాధారణ ఎన్నికల్లో మారిషస్ మిలిటెంట్ మూమెంట్ (ఎంఎంఎం) భాగస్వామ్య పక్షాల చేతిలో ఓటమి చెందారు. మిలిటెంట్ సోషలిస్ట్ మూమెంట్ పార్టీకి చెందిన మరో తెలుగు ప్రాంత మూలాలు కలిగిన అనిరూధ్ జగ్నాథ్ ప్రధాని అయ్యారు, అయితే కొద్ది కాలానికే చీలికలు రావడంతో ప్రభుత్వం కూలిపోయింది. శివసాగర్ రాంగులామ్ తన పార్టీ జగ్నాథ్ యొక్క మిలిటెంట్ మూమెంట్ పార్టీని సమర్థించారు. జగ్నాథ్ ఎన్నికై ప్రధాని కావడంతో శివసాగర్ సహకారానికి ఫలితంగా ఆయనను గవర్నర్ జనరల్ గా నియమించారు. గవర్నర్ జనరల్ పదవిలో ఆయన 1985లో మరణించేంత వరకూ కొనసాగారు. మారిషస్ గవర్నర్ జనరల్ గా ఉన్న సమయంలోనే 1985లో అధికారిక నివాసంలోనే శివసాగర్ రాంగులామ్ మరణించారు. శివసాగర్ కుమారుడు నవీన్ రాంగులామ్ లేబర్ పార్టీ నాయకత్వాన్ని స్వీకరించారు. నవీన్ 1995లోనూ, 2005లోనూ రెండు మార్లు ప్రధానమంత్రి పదవి చేపట్టి దాదాపుగా 15 సంవత్సరాలు మారిషస్ ను పరిపాలించారు. శివసాగర్ రాంగులాం పేరిట పలు స్మారిక చిహ్నాలు రూపు దిద్దుకున్నాయి. మారిషస్ లోని ప్రధాన విమానాశ్రయానికి సర్ శివసాగర్ రాంగులామ్ అంతర్జాతీయ విమానాశ్రయంగా నామకరణం చేశారు. మారీషియన్ రూపాయి నాణేలు అన్నిటిపైనా శివసాగర్ రూపం ఉంటుంది, అలానే అత్యధిక కరెన్సీ అయిన రెండు వేల మారిషయన్ రూపాయల నోటుపైన కూడా ఆయన బొమ్మ ముద్రించి ఉంటుంది. మారిషస్ లో పలు ప్రాంతాలు - పార్కులు, రోడ్లకు ఆయన పేరు పెట్టారు. పోర్ట్ లూయిస్ నగరంలో, భారత దేశంలో శివసాగర్ పూర్వుల ప్రాంతమైన బీహార్ రాజధాని పాట్నాలోనూ స్మారక చిహ్నాలు నిర్మించారు.

# విప్లవ వీరుడు నారాయణ పవార్



ఆయన ఒక పోరాట యోధుడు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ధీరుడు. ప్రాణాలను పణంగా పెట్టి, ప్రాణ త్యాగానికి సిద్ధపడ్డ త్యాగ ధనుడు. రాచరి కంలో బందీ అయిన తెలంగాణ ప్రజల స్వేచ్ఛాకాంక్షను ప్రపంచా నికి చాటడానికి, నిజాం ప్రభువు హత్యకై ఆయనపై బాంబును విసిరిన సాహస వంతుడు. ఆయనే పోరాటాల పురిటిగడ్డ తెలంగాణ ముద్దుబిడ్డ నారాయణ పవార్. బాంబు గురి తప్పినా, ఆయన బందీ అయినా, ఆయన త్యాగ నిరతి, స్ఫూర్తి దాయకం అయింది. పవార్ బాంబు వేసిన సంఘట నను పార్లమెంట్‌లో భగత్‌సింగ్ చేసిన సాహసంతో నాటి ప్రజలు పోల్చుకునే వారు. అయితే ఆ సాహస వీరునికి ప్రాధాన్యత దక్కలేదు. తానే స్వయంగా నిరాహార దీక్ష చేస్తే గానీ రాజకీయ ఖైదిగా గుర్తించలేదు. నాటి తరానికి పవార్ ఆదర్శ వంతుడే అయినా, చరిత్ర ఆయన కు తగిన ప్రాధాన్యత ఇవ్వని కారణంగా, నాటి తరానికీ స్ఫూర్తి ప్రదాత అయిన పవార్ పేరు కూడా నేటి తరానికీ తెలియని దుస్థితి శోచనీయం. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా, హైదరా బాద్ సంస్థాన ప్రజలు మాత్రం నిరంకుశ బానిసత్వంలో మగ్గక తప్పలేదు. సొంతం చేసు కోవడానికి విశ్వప్రయత్నం చేస్తూ రజాకార్లను ఉసి గొల్పాడు. నిజాంకు అండగా ఖాసిం రజ్వీ నేతృత్వంలోని రజాకార్లు గ్రామాలపై బడి దోపిడి చేయడం, ఇండ్లు తగల బెట్టడం నానా అరాచకాలు సృష్టించగా, హైదరాబాదు సంస్థానాధీశుడు ఏడవ నిజాం నవాబు ఉస్మాన్ ఆలీ ఖాన్ నుంచి విముక్తి కోసం సంస్థాన ప్రజలు 1946 నుంచి 1948 మధ్య వీరోచిత పోరాటం చేశారు. 1926 అక్టోబర్ 3న వరంగల్‌లో జన్మించిన నారాయణరావు పవార్. బాల్యం నుంచే స్వేచ్ఛ భావాలు కలిగి అణచివేత ఏ రూపంలో ఉన్నా సహించేవాడు కాదు. 8వ తరగతిలోనే ఆర్య సమాజ్‌లో చేరాడు. నిజాం నవాబ్ ఆకృత్యాలు చదివాడు. ప్రత్యక్షంగా చూసాడు. అప్పుడే నిజాం నవాబ్‌కు వ్యతిరేకంగా పోరాడాలని నిర్ణయించు కున్నాడు. కొంత మంది యువకులతో కలిసి "ఆర్య యువక్రాంతి దళ్" ఏర్పాటు చేశాడు. దీనికి కొండా లక్ష్మణ్ బాపూజీ సలహాదారుడుగా ఆర్థిక సహాయం చేశాడు. సమకాలీన రాజకీయాలపై నిరంతరం చర్చించేవారు. " మారు వేశాలలతో వెళ్ళి హైదరాబాద్లో. జిన్నా 'రెచ్చగొట్టే ఉపన్యాసం విన్నాడు. తెలంగాణ సాయుధ పోరుకు సంఘీభావంగా ఏదైనా చేయాలను కున్నారు. ప్రతి దినం సాయంత్రం నిజాం నవాబ్ దారుల్ షిఫాల ఉండే తన తల్లి సమాధిని దర్శించుకు నేందుకు వెళతాడని తెలుసు కుని మిత్రులతో కలిసి నైజాంను చంపాలని, ప్రాణత్యాగానికైనా సిద్దపడ్డారు. నారాయణ పవార్, పండిత విశ్వనాథ్ బొంబాయి వెళ్లి బాంబులు కొనాలని బయలు దేరారు. మార్గ మధ్యలో షోలాపూర్ వద్ద కొండా లక్ష్మణ్ బాపూజీ కనబడ్డాడు. విషయం చెప్పారు. ఆరు వందల రూపాయ లిచ్చి జాగ్రత్తలు చెప్పి వెళ్లాడు. బొంబాయి వెళ్లి రెండు బాంబులు, రెండు రివాల్వర్లను తీసుకున్నారు. బాంబులు ఫెయిల్ అయితే రివాల్వర్, అదీ ఫెయిల్ అయితే శత్రువుకు మాత్రం చిక్కకూడదు, పథకం ఎక్కడ పొక్క కూడదు. ఇది పథకం. హైదరాబాద్‌కు వచ్చిన పవార్ నిజాంను ఎందుకు చంపాలను కున్నది వివరంగా ఒక ఉత్తరం రాసారు. పవార్, జగదీష్, గండయ్యలు దానిపై రక్తంతో సంతకం చేసి నారాయణ స్వామికి ఇచ్చారు. బాంబులు వేసిన తర్వాత విజయవాడకు వెళ్లి ఆ పత్రాన్ని పత్రికలకు, రేడియో సంబంధీకులకు, నారాయణ స్వామి ఇవ్వాల న్నది వారి పథకం. అనుకున్న విధంగా వారు సంసిద్ధ మైన క్రమంలో, 1947 డిసెంబర్ 4న సాయంత్రం సుమారు 4 గంటల సమయాన, కింగ్‌కోఠి రోడ్డు నుండి తల్లి సమాధి దగ్గరకు వెళ్లే సమయంలో నిజాం ఇంటి ముందే గండయ్య, జగదీష్‌తో కలిసి పవార్ మాటు వేశాడు. పవార్ అందరికంటే ముందు ఉన్నాడు. ఒకవేళ అతని చేతిలో తప్పింకుంటే రెండో వాడు, అక్కడా తప్పితే మూడో వ్యక్తి పూర్తి చేయాలని రెడీ అయ్యారు. నిజాం కారు పవార్ దగ్గరకు రాంగనే కారుపై బాంబు విసిరాడు. అది గురి తప్పింది. కానీ ఆ బాంబు పేలుడుకు ఒక ఆడ మనిషి చనిపోయింది. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే నిజాంపై రివాల్వర్‌తో కాల్చాలను కున్నాడు. ఈలోపే పోలీసులు పట్టుకున్నారు. బాంబు శబ్దం విన్న జగదీష్, గండయ్య పథకం విజయవంతమైందని అనుకొని వెళ్లిపోయారు. లేకుంటే నిజాంకు అదే ఆఖరి రోజు అయ్యేది. సైకిల్ ఆధారంగా గండయ్యను కూడా అరెస్టు చేశారు. ఐదు రోజులు నారాయణ పవార్‌ను పోలీసులు నానా చిత్ర హింసలు పెట్టారు. తన కేసును వాదించడానికి కోవడానికి వకీల్‌ను నియమించు కోక, స్వయంగా తానే తన వాదనలను వినిపించు కున్నాడు. ఎందుకు చంపాలను కు న్నాడో విచారణలో వివరించాడు. చివరికి కోర్టు పవార్‌కు ఉరిశిక్ష విధించింది. 1948 సెప్టెంబర్ 18న అది అమలు కావాల్సి ఉండగా, ఒక్క రోజు ముందు సెప్టెంబరు 17 న నిజాము నవాబు వల్లబాయి పటేల్ ముందు లొంగిపోగా, హైదరాబాద్ సంస్థానం స్వతంత్ర భారత్ లో విలీనం అయి పోయింది. సంస్థానం విముక్తి తర్వాత మిలిటరీ గవర్నర్ మేజర్ జనరల్ జె.ఎన్.చౌదరి, ఉరిశిక్షను యావజ్జీవ కారాగార శిక్షగా మార్చాడు. కాని వివిధ సంస్థల ఆందోళనతో 1949 ఆగస్టు 10న జనరల్ చౌదరి వీరిని విడుదల చేశాడు. అతనితోపాటు గండయ్య కూడా విడుదలయ్యాడు. ఎట్టకేలకు పవార్ 2009 ఆగస్టు 9న నాటి రాష్ట్రపతి ప్రతిభా పాటిల్ ద్వారా పవార్ సన్మానించ బడి నాడు. నారాయణరావు పవార్ 85 యేళ్ళ వయసులో హైదరా బాద్‌లోని కేర్ ఆస్పత్రిలో, 2010, డిసెంబర్ 8 న కన్ను మూసాడు. తెలంగాణ గర్వించ దగిన పవార్ లాంటి దీరులను, త్యాగ ధనులను భావితరాలకు తెలిసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. నాటి చరిత్ర ను మరవకుండా ఉండేందుకు వైయక్తిక, చారిత్రక సంఘట నలను, సందర్భాలను పాఠ్యాంశాలుగా చేయాలి.

## నిజాం లొంగుబాటులో కెఎం మున్షీ అసమాన ప్రతిభ

నిజాం కబంధ హస్తాల నుండి హైదరబాదు సంస్థానం విముక్తి పొందడానికి ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయి పటేల్ ఉక్కు సంకల్పం గురించి తెలియని తెలంగాణ వారుండరు. తెలంగాణ విమోచన లేదా విలీన ప్రక్రియ వెనక మరో మేధావి, కార్యసాధకుని అకుంఠిత కృషి గురించి చాలా మందికి తెలియదు. ఆయనే కె. ఎం. మున్షీ. బ్రిటీష్ పాలకులు స్వాతంత్ర్యం ఇచ్చిన సమయంలో ... మూడు సంస్థానాలు ఇండియాలో కలవలేదు. అవి కాశ్మీర్, జునాఘడ్, హైదరాబాద్ (నైజాం). ఆ పరిస్థితు ల్లో ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్... ప్రత్యేక శ్రద్ధ పెట్టి... జునాఘడ్ సంస్థానాన్ని భారత్‌లో కలిసేలా చేశారు. నైజాం నవాబ్ మాత్రం విలీనానికి ఒప్పుకోలేదు. అప్పట్లో రాజాకార్ల పేరుతో ప్రత్యేక సైన్యాన్ని తయారుచేసిన ఖాసిం రజ్వీ... మారణకాండకు తెగబడ్డారు. ఈ క్రమం లోనే "ఆపరేషన్ పోలో," పేరుతో నాటి భారత హోం మంత్రి, ఉక్కు మనిషి సర్దార్ పటేల్ నేతృత్వంలో " పోలీసు చర్య" చేపట్టడం జరిగింది. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత, కె. ఎం. మున్షీకి హైదరాబాద్ రాచరిక రాష్ట్రంలో ట్రేడ్ ఏజెంట్ (ఏజెంట్-జనరల్) పదవి ఇవ్వ బడింది. మున్షీ జనవరి 5, 1948న హైదరాబాద్‌కు రావడంతో హైదరాబాద్ స్టేట్ రిసెప్షన్ మరియు బోలారమ్‌లోని ఇండియన్ ఆర్మీ యూనిట్ల గౌరవ గార్డుతో ఘనంగా జరిగింది. ఈ సమయంలో నిజాం తన రాష్ట్రాన్ని ఇండియన్ యూనియన్ నుండి స్వతంత్రంగా ఉంచడానికి ప్రయత్ని స్తున్నాడు, సహాయం కోసం కొత్తగా సృష్టించబడిన పాకిస్తాన్‌కు రహస్య సంకేతాలను కూడా పంపాడు. ఇటువంటి కుట్రలు భారత యూని యన్‌కు ఎదురయ్యే అనివార్యమైన ప్రమాదాన్ని తెలుసుకున్న డాక్టర్ మున్షీ, నిజాం చేస్తున్న చర్యల గురించి సర్దార్ పటేల్‌కు తెలియ జేసేవారు. భారత గూఢచార దళం అంత పటిష్టంగా లేక. నిజాం సైనిక దళాలను గురించి సరైన అంచనా వేయలేక పోయారు. ఈ పనిని ఏజెంట్ "జనరల్ కే.ఎం. మున్షీ" సుగమం చేశారు. వారు, హైదరా బాద్ సైన్యంలోని ఒక అధికారిని లోబరచుకొన్నారు. అతని ద్వారా హైదరాబాద్ సైన్యపు వివరాలను స్పష్టంగానూ - ఖచ్చితంగానూ తెలిశాయి. ఈ సమాచారం భారత సైన్యానికి ఎంతో ఉపకరించింది. అంతే కాదు "జే.ఎన్. చౌదరి"కి హైదరాబాద్ సునాయాసంగా జయించగలం అన్న సంపూర్ణ విశ్వాసం ఏర్పడింది.కె.ఎం. మున్షీ స్వాతంత్ర్య సమరయోధుడు, రాజకీయవేత్త మరియు భారతీయ విద్యాభవన్ స్థాపకుడు ప్రజాదరణ పొందిన నవలా రచయిత. కన్నయలాల్ మాణిక్‌లాల్ మున్షీ (డిసెంబరు 30, 1887 - ఫిబ్రవరి 8, 1971) డిసెంబరు 30, 1887న ఇప్పటి గుజరాత్ రాష్ట్రంలోని బారుచ్‌లో జన్మించారు. బారుచ్, వడోదరలలో అభ్యసించి జాతీయోద్యమంలో ప్రవేశించారు. 1937లో బొంబాయి రాష్ట్ర మంత్రిగా పదవి నిర్వహించారు. అంబేద్కర్ అధ్యక్షతన భారత రాజ్యాంగాన్ని రూపొందించిన కమిటీలో సభ్యుని గా మున్షీ డా. అంబేద్కర్‌తో కలిసి 'ప్రాథమిక హక్కుల' సూత్రాన్ని వ్యక్తీకరించిన ముసాయిదాను సంయుక్తంగా రాయడం ద్వారా తన ముద్రను వేశారు. సంస్థానాల విలీనీకరణ సమయం లో మొండికేసిన హైదరాబాదు నిజాంపై చర్యలు తీసుకోవడానికి భారతప్రభుత్వ దూతగా వచ్చిన మున్షీ సమస్యను చక్కగా పరిష్కరించి ప్రసిద్ధి చెందారు.

# అభివృద్ధిలో అధికారుల పాత్ర గొప్పది

## ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే మెగారెడ్డి

**అగ్నిధారన్యూస్ వనపర్తి జిల్లా :** వనపర్తి జిల్లా అభివృద్ధికి అధికారులు బాగా కృషి చేస్తున్నారని, నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషి చేస్తానని నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు మల్లు రవి అన్నారు. మంగళవారం ఐ.డి. ఒ.సి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి త్వరలో నిర్వహించబోయే దిశా సమావేశానికి ముందస్తు సమీక్ష సమావేశం నిర్వహించారు. వనపర్తి జిల్లాలోని వివిధ సంక్షేమ శాఖల వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, కళాశాలలు, కే.జి.బి.విల్లో ఉన్న సమస్యలు, విద్యార్థులకు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. గురుకుల పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులకు ఏమైనా ఖాళీలు ఉంటే వెంటనే భర్తీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యలు ఏమైన ఉంటే జిల్లా కలక్టర్ ద్వారా ప్రతిపాదనలు పంపాలని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని చెప్పారు. వసతి గృహ వార్డెన్లు, గురుకుల, కే.జి.బి.వి. ప్రిన్సిపాల్ లు అక్కడే ఉండి విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం అందే విధంగా చూడాలని సూచించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక దరణిలో కొన్ని కొత్త మోడ్యూల్ లు ప్రవేశ పెట్టామని వాటి వల్ల ధరణి సమస్యల పరిష్కారం ఈమేరకు జరుగుతున్నాయని వివరాలు అడిగి తెలుసుకున్నారు. సక్షేశన్, మ్యూటేశన్, ఇతరత్రా సమస్యలు



ఎప్పటికప్పుడు పరిష్కరించేవిధంగా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను సూచించారు. జిల్లాలో ఎవరైనా ఒంటరి మహిళలు, దివ్యాంగులు, ఆసరా పెన్షన్ కొరకు దరఖాస్తులు ఇస్తే తీసుకోవాలని ప్రభుత్వం నుండి అనుమతి వచ్చినప్పుడు ఆన్లైన్ లో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వారంలో రెండు రోజులు డ్రై డే కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, జ్వరం సర్వేలు సైతం గతంలో కంటే అధికంగా నిర్వహించి ఎక్కడైనా డెంగ్యూ పాజిటివ్ కేసు నమోదు అయితే యుద్ధప్రాతిపదికన నివారణ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ వనపర్తి జిల్లాకు రైల్వే లైన్, జాతీయ రహదారి మంజూరుతో పాటు జిల్లాను అభివృద్ధి పరిచేందుకు అత్యధికంగా నిధులు, పథకాలు అందజేయాలని పార్లమెంట్ సభ్యులను కోరారు. వనపర్తి జిల్లాలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అధికారులు అందరూ సమన్వయంతో పని చేస్తూ జిల్లాను అభివృద్ధి పథంలో నిలుపుతున్నారని కొనియాడిన పార్లమెంట్ సభ్యులు జిల్లా అభివృద్ధిలో తనవంతు కృషి చేస్తానని, వచ్చే దిశా సమావేశంలో వివరంగా చర్చిద్దామని తెలియజేశారు.

రాష్ట్ర షెడ్యూల్డు కులాల కో ఆపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్ పర్సన్ ఎన్.ప్రీతం, మున్సిపల్ చైర్మన్ పి. మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మార్కెట్ యార్డు చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్, కొత్తకోట మార్కెట్ చైర్మన్ ప్రశాంత్, జిల్లా సంక్షేమ శాఖల అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీఓ లు, ఆర్.సి. ఒ లు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల పోరాటం, ఫలితమే నిజాం ప్రభుత్వం భారత యూనియన్ లో విలీనం





## సెప్టెంబర్17ను జాతీయ సమైక్య దినంగా జరుపుకోవాలి.

## తెలంగాణ ఆత్మ....డిల్లీకి తాకట్టు.

## రాజీవ్ గాంధీకి, తెలంగాణకు ఏం సంబంధం.

## రాజీవ్ గాంధీ బ్రతికి ఉన్నా ఈ దుర్మార్గాన్ని సహించేవారు కాదు.

అగ్నిధారన్యూస్ వనపర్తి జిల్లా: మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యములో రాష్ట్ర బి.ఆర్.ఎస్ పార్టీ పిలుపు మేరకు సచివాలయంలో రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టీ తెలంగాణ తల్లిని అవమానపరిచే విధంగా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా పట్టణములో జమ్మి చెట్టు చౌరస్తా నుండి భారీ సంఖ్యలో నాయకులతో మోటార్ బైక్ ర్యాలీ నిర్వహించి గోపాల్ పేట మండల కేంద్రము చేరుకొని తెలంగాణ తల్లి విగ్రహాన్నికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ నిజాం ప్రభుత్వం భారత యూనియన్ నందు విలీనము తర్వాత స్వయం ప్రతిపత్తి కలిగిన హైదరాబాద్ రాష్ట్రాన్ని నెహ్రూ గారి ప్రభుత్వం కుట్రతో ఆంధ్ర,తెలంగాణ ప్రాంతాలను కలిపి సమైక్య రాష్ట్రం చేయడంతో ఆనాటి నుండి స్వరాష్ట్ర కాంక్ష కొరకు ప్రజలు ఉద్యమించి 1969 ప్రారంభమైన ఉద్యమం 1972వరకు పోరాటం చేసి 369 మంది అమరులైనారు. 30ఏండ్ల సమైక్య రాష్ట్ర ప్రభుత్వలా నిర్లక్ష్యం వల్ల తెలంగాణ ప్రజలు అన్ని విధాలుగా నష్టపోతున్న తరుణంలో,కె.సి.ఆర్ నాయకత్వములో ప్రజాస్వామ్యయుతంగా జరిగిన ఉద్యమం ప్రబంజనమై తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగింది. 10ఏండ్లుగా కె.సి.ఆర్ ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రన్నీ అగ్రభాగాన నిలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారింటీలు,అమలు కాని 420హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి 10నెలల కాలంలో రాష్ట్రాన్ని అన్ని విధాలుగా విధ్వంసం చేశారు అని ఆరోపించారు. ఉచిత బస్సు తప్ప ఒక్క గ్యారంటీ అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ప్రభుత్వాన్ని శాపనార్థాలు పెట్టే పరిస్థితి దాపురించింది అని ఆరోపించారు. కేవలం డిల్లీ నాయకులను సంతృప్తి పరచడానికి తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవం,ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్టించాలని నిర్ణయించిన స్థలములో రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ పట్ల మాకు అపారమైన గౌరవం ఉంది అని దేశం కోసం ఉగ్రవాదుల దాడిలో మరణించిన మాకు సానుభూతి ఉన్నదని అన్నారు. రాజీవ్ గాంధీ మీద అంత ప్రేమ ఉంటే 30ఏండ్లుగా గాంధీ భవన్ నందు విగ్రహాన్ని ఎందుకు పెట్టలేదని పి.సి.సి అధ్యక్షులు సమాధానం చెప్పాలి అని అన్నారు. అంబేద్కర్ సచివాలయం ముందు రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడం ఇష్టం లేకనే సోనియా గాంధీ,రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీ ఆవిష్కరణ రాలేదని అన్నారు. అంబేద్కర్ సచివాలయం,అమరవీరుల స్థూపం మధ్యలో తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాలని గత కె.సి.ఆర్ ప్రభుత్వం నిర్ణయించిందని ఎన్నికలు రావడంతో సాధ్యం కాలేదని ఇట్టి స్థలములో ప్రజల మనోభావాలను గౌరవిస్తూ తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే సముచితంగా ఉండేదని అన్నారు. బి.ఆర్.ఎస్ ప్రభుత్వం రావడం ఖాయమని సగౌరవంగా రాజీవ్ గాంధీ విగ్రహాన్ని గాంధీ భవన్ కు తరలించి అక్కడ తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, వాకిటి.శ్రీధర్,పి.రమేష్ గౌడ్, నందిమల్ల.అశోక్, జాత్రు నాయక్,మాజీ జెడ్పిటిసి చంద్ర శేఖర్ నాయక్ కౌన్సిలర్స్ బండారు.కృష్ణ, నాగన్న యాదవ్,కంచే.రవి,కో. అప్షన్ సభ్యులు ఉస్మాన్ మండల నాయకులు రఘువర్ధన్ రెడ్డి, రవిప్రకాష్ రెడ్డి, ధర్మానాయక్, మహేశ్వర్ రెడ్డి,మాధవ్ రెడ్డి, దేవర్ల, నరసింహ,గోపాల్ పేట అధ్యక్షులు బి.బాలరాజు , మాజీ ఎం.పి.పి సంధ్య తిరుపతయ్య,చంద్ర శేఖర్ రాజేష్ గౌడ్, మతీన్,శ్రావణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# సాయుధ పోరాట యోధుల త్యాగం అజరామరం...సిపిఐ నాయకులు




అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల త్యాగం అజరామరమని సిపిఐ జిల్లా కార్యదర్శి కే విజయ రాములు, పలువురు నేతలు కీర్తించారు. సెప్టెంబర్ 11వ తేదీ నుంచి 16 వరకు జిల్లా లోని పలు గ్రామాల్లో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహించారు. మంగళవారం వనపర్తి అంబేద్కర్ చౌక్ లో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సభ సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్ అధ్యక్షన జరిగింది. తెలంగాణ సాయుధ పోరాట యోధులు రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మగ్దుం మొయినుద్దీన్,చాకలి ఐలమ్మ దొడ్డి కొమరయ్య, జర్నలిస్ట్ సోయబుల్లాఖాన్ చిత్రపటాలకు మహిళా సమాఖ్య ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు కళావతమ్మ పూలమాలతో అలంకరించారు. నేతలు వారికి ఘనంగా నివాళులర్పించారు. సిపిఐ ఆఫీస్ వద్ద జిల్లా కార్యదర్శి కే విజయ రాములు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, అంబేద్కర్ చౌక్ లో అరుణ పతాకాన్ని సీనియర్ నేత బొలెమోని నాగన్న ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి కె విజయ రాములు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీరామ్, ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ, సిపిఐ పట్టణ కార్యదర్శి జే రమేష్, ఏఐటీయూసీ రాష్ట్ర నేత పి సురేష్ తదితరులు మాట్లాడారు. నిజాం పాలనలో 'బాంచన్ నీ కాల్మొక్త'అంటూ వెట్టి చేస్తున్న ప్రజల్లో చైతన్యం నింపి భూమి కోసం, భుక్తి కోసం వెట్టిచాకి విముక్తి కోసం నడిపినదే సాయుధ పోరాటమన్నారు. ఈ పోరాటంలో 4,500 మంది కమ్యూనిస్టులు అమరులయ్యారన్నారు. ఫలితంగానే తెలంగాణ భారత దేశంలో విలీనమైందన్నారు. ఇంతటి మహత్తర ప్రజల విముక్తి పోరాట చరిత్రను బిజెపి హిందూ, ముస్లిం పోరాటంగా వక్రీకరించే కుట్ర చేస్తుందన్నారు. 'విమోచన దినం'పేరుతో ఉత్సవాలను ఇందుకు సాక్ష్యం అన్నారు. కెసిఆర్ సెప్టెంబర్ 17ను అధికారికంగా జరుపుతామని మాట తప్పారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 'ప్రజా పాలన' పేరుతో ఈరోజు ఉత్సవాలను నిర్వహిస్తుందన్నారు 'విలీన దినం'పేరుతో ప్రభుత్వం అధికారికంగా ఉత్సవాలను నిర్వహించాలని, విద్యార్థులకు స్ఫూర్తి కలిగించే పోరాట చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం స్ఫూర్తితో ప్రజలు హక్కుల కోసం ఉద్యమించాలని కోరారు. జిల్లా పలు గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు ఉత్సవాల్లో పాల్గొన్నారు. సిపిఐ, ఏఐటీయూసీ, మహిళా సమాఖ్య, ఏఐవైఎఫ్ నాయకులు జె.చంద్రయ్య, కళావతమ్మ, శ్రీరామ్, రమేష్, గోపాలకృష్ణ, ఎత్తం మహేష్, పి. సురేష్, కుతుబ్, కాకం బాలస్వామి, ఎర్రకురుమయ్య, లక్ష్మీనారాయణ,తిరుపతయ్య, రాజనగరం కృష్ణయ్య, లక్ష్మమ్మ, జయమ్మ, శిరీష, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రాయికోడ్ ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు




**అగ్నిధారన్యూస్"( సంగారెడ్డి)"** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ గ్రామంలో ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగురవేసిన మండల ప్రత్యేక అధికారి జగదీష్ , ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పటేల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏసప్ప , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్ కుమార్, నాయకులు శివకుమార్, సంగమేష్ పటేల్, యాదప్ప ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ యాదప్ప. గ్రామ పంచాయతీ కార్యదర్శి శివ శంకర్, పంచాయతీ కారోబార్ సత్తయ్య గ్రామ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పదవి కాలం పూర్తయిన వారిని తొలగించాలి.

**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా :-**



వనపర్తి జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో నామినేటెడ్ పోస్టులలో పనిచేయుచున్న వారి పదవీ కాలం పూర్తి అయినందున వారిని రిలీవ్ చేసి వారి స్థానంలో ఆసక్తి కలిగిన కొత్త వారిని నియమించాల్సిందిగా అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులు జిల్లా విద్యాధికారి గోవిందరాజులకు మంగళవారం వినతి పత్రం అందజేయడమైనది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సెకండ్ గ్రేట్ టీచర్స్ యూనియన్ అధ్యక్షులు జిల్లెల నరేందర్ రెడ్డి, పి ఆర్ టి యు అధ్యక్షుడు బౌద్ధారెడ్డి, యుటిఎఫ్ అధ్యక్షులు వరప్రసాద్ గౌడ్ డిటిఎఫ్ నారాయణ ఎస్సీ ఎస్టీ యూనియన్ అధ్యక్షులు నిరంజనయ్య, టి పి యు ఎస్ అధ్యక్షులు అమరేందర్ రెడ్డి మరియు హిందీ తెలుగు పండిట్స్ యూనియన్ అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

# యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ పంపిణి





## ఒంటరి మహిళలకు ఉపాధి కల్పించిన యువశక్తి ఫౌండేషన్

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన జనంపేట నాగమ్మ కుటుంబ పరిస్థితిల రీత్యా ఆర్థిక పరిస్థితుల వల్ల , ఉపాధిలేక ఇబ్బంది పడటంతో నాగమ్మ పరిస్థితిని చూసి స్పందించిన యువశక్తి ఫౌండేషన్ ఆమెకు కుట్టుమిషన్ ఇపించి ఆమె జీవనోపాదికి మార్గం చూపించింది. నాగమ్మ మాట్లాడుతూ నాకు జీవనోపాధి కి దారి చూపించిన యువశక్తి ఫౌండేషన్ కి ధన్యవాదములు తెలిపింది. కుట్టుమిషన్ కి సహకరించిన న్యూలైఫ్ బ్లడ్ సెంటర్ కి ధన్యవాదములు. ఈ కార్యక్రమం లో యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గొబ్బూరు నవీన్, సింగనమోని దేవేందర్, నాగమణి, లక్ష్మీదేవి , బాలమ్మ పాల్గొన్నారు

# ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లాలో మెగా జాబ్ మేళా

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :**




వనపర్తి జిల్లాలోని నిరుద్యోగులకు 8 ప్రైవేటు కంపెనీలలో పని చేయుటకు ఈనెల19న ఉద్యోగమేల నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి మహమ్మద్ జానీ పాషా తెలిపారు. మొత్తం 1640 ఖాళీలు ఉన్నాయని 18– 30 ఏళ్ల లోపు వారు అర్హులని తెలిపారు. ఆధార్ కార్డు,అర్హత సర్టిఫికెట్స్, బయోడేటా ఫారంతో %ూవీఖఖ% సెంటర్, రామాలయం, సాయి నగర్ కాలనీ లో గురువారం హాజరు కావాలని సూచించారు. వివరాలకు9948568830, 955020 5227 నంబర్లలో సంప్రదించాలని పేర్కొన్నారు

# ఘనంగా ప్రధానమంత్రి మోడీ జన్మదిన వేడుకలు..!

**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్, :**



కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ జన్మదిన వేడుకలను మంగళవారం బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణి చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. దేశాన్ని నడిపిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతున్ని ప్రార్థించారు. రాబోవు కాలంలో భారతదేశాన్ని అన్ని రంగాల్లో ప్రగతి పథంలో నిలుపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు జంగపెల్లి అజయ్, సీనియర్ నాయకులు మచ్చ గిరి రాము, మట్ట శంకర్, ఇరుగు రల పోషం, వడ్లకొండ తిరుపతి, కొయ్యడ సతీష్, బర్ల సదా నందం,పంత కాని విశ్వతేజ, పడాల కనకయ్య,సాగర్ల లక్ష్మణస్వామి, గట్టు శ్రీనివాస్, జంగ పల్లి శ్రీనివాస్, సారయ్య, మోర ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్. వో. సీ అందజేత..,!



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్, :** కమాన్ పూర్ మండలంలోని రొంపకుంట గ్రామానికి చెందిన గుండేటి శ్యామలకు రూ, 1.50 లక్షల విలువగల ఎల్. వో. సీ చెక్కును మంత్రి శ్రీధర్ బాబు మంజూరు చేయించగా మంగళవారం హైదరాబాద్ క్యాంప్ కార్యాలయంలో సహాయకులు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. గుండేటి శ్యామల స్టమక్ సర్జరీ సమస్యకి సంబంధించి చికిత్స పొందుతున్నారు. వైద్య ఖర్చుల ఆర్థిక సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకి తెలుపగా సీ. ఎం. ఆర్. ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్త%శీ% వీరికి రూ, 1,50,000 వేల ఎల్. వో. సీ మంజూరు చేయించినారు. ఎల్. వో. సీ మంజూరు చేయించినందుకు సదరు బాధిత కుటుంబ సభ్యులు మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు.!



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురాష్కరించికుని మంగళవారం మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆయా మండల శాఖ అధికారులు ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వాసంతి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో లలిత తో పాటు వివిధ కార్యాలయాల్లో సంబంధిత శాఖ అధికారులు ప్రజాపాలన దినోత్సవ వేడుకలను నిర్వహించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ అధ్యక్షులు వైనల రాజు ఆధ్వర్యంలో కూడ వేడుకలు నిర్వహించారు.

# దుర్గయ్య పల్లె పాఠశాలలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం యుపిఎస్ దుర్గయ్య పల్లి పాఠశాలలో ఆ ప్రధానోపాధ్యాయురాలు రేణుక జాతీయజెండాను ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ విమోచన కోసం జరిగిన పోరాటాల గురించి తెలంగాణ ను ఇండియా లో కలపడం కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ చేపట్టిన పోలీసు చర్యల గురించి విద్యార్థులకు వివరించారు. భారత దేశమంతా 1947 ఆగస్టు 15కి స్వాతంత్ర్యం సిద్ధిస్తే.. మన తెలంగాణ రాష్ట్రానికి 13 నెలలు ఆలస్యంగా 1948 సెప్టెంబరు 17న స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. నిజాం నవాబు పాలన నుంచి విముక్తి కోసం తెలంగాణ ప్రజలు వీరోచిత పోరాటం చేశారని తెలిపారు. నిజాం సైన్యం, రజాకార్లు గ్రామాల్లోకి వెళ్లి స్త్రీల మీద అత్యాచారాలు, లూటీలు చేసి అరాచకాలకు పాల్పడ్డారన్నారు. భారత ప్రభుత్వంలో అప్పటి హెూం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో హైదరాబాద్ పై సైనిక చర్య చేపట్టి నిజాం సైన్యాన్ని ఓడించి, తెలంగాణలో మూడు రంగుల జాతీయ జెండాను ఎగురవేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ , ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్జి త్రీ ఏరియాలో పర్యటించిన ఉపరితల గనుల జి.ఎం

**అగ్నిధార(రామగిరి మండలం) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రామగుండం అర్జీ త్రీ ఉపరితల గనులలో పూర్తిస్థాయిలో యంత్రాలను వినియోగించి,నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను భద్రత తో సాధించుకోవాలని ఉపరితల గనుల జనరల్ మేనేజర్ డి.వి.ఎస్. సూర్యనారాయణ రాజు అన్నారు.ఆయన రామగుండం త్రీ ఏరియాలోని జి.ఎం కార్యాలయం నందు రామగుండం త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు తో పాటు సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి, ఉపరితల గనులలో యంత్రాల వినియోగం, వాటికి కావలసిన విడిభాగాలు,పరికరాలు మొదలగు విషయాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఓ.సి.పి టూ ఉపరితల గనిని సందర్శించి యంత్రాల పని తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపరితల గనులలో యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి,నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించడానికి కావలసిన ప్రణాళికలను,చర్యలను చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి ఎన్.రాధాకృష్ణ,ఏరియా సేఫ్టీ అధికారి జె.రాజశేఖర్, సి.హెచ్.పి, డిజిఎం కాశీ విశ్వేశ్వరరావు, ప్రాజెక్ట్ ఇంజనీర్లు ఉదయ్ భాస్కర్,ఎం.నాగరాజు తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీపీ కుటుంబాన్ని పరామర్శించిన పాత్రికేయులు.

**అగ్నిధార(రామగిరి మండలం) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని బుధవారం పేట గ్రామానికి చెందిన తాజా మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క మామ,కొమరయ్య గౌడ్ తండ్రి ఆరేల్లి వెంకటి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని మంగళవారం రామగిరి పాత్రికేయులు పరామర్శించారు. అనంతరం కీర్తిశేషులు అరేల్లి వెంకటి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ బుర్ర.తిరుపతి గౌడ్,పీవీరావు,చిందం రమేష్,చింతం కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పెరియార్ ఒక యోధుడు

**ప్రజల్లో మానవత్వం పెంపొందించిన మహనీయుడు.**

**ప్రజా సంఘాల నాయకులు దుర్గం నగేష్, రాజయ్య.**

**అగ్నిధారన్యూస్,( రామగుండం):** పెరియార్ ఒక యోధుడని, ఆధునిక సామాజిక విప్లవకారుడు అని, తనజీవితపు చివరి ఘడియల వరకు సామాజిక మార్పు కోసం, సమానత్వం కోసం, ప్రజలలో ఆత్మగౌరవాన్ని, హేతువాదాన్ని, మానవత్వాన్ని నింపడం కోసం కృషి చేశారని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్, బహుజన నాయకులు ఇరుకుల్లా రాజనర్సయ్య, రైతు సమస్యల సాధన కమిటీ రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న లు కొనియాడారు. ఈ మేరకు మంగళవారం పెరియర్ 145వ జయంతిని ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీలోసమతా సైనిక దళ్ ఎన్టిపిసి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెరియార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ పెరియార్ ఈవీ రామస్వామి స్రీల హక్కులకోసం, సాంఘిక సమానత్వం దిశగా ఉద్యమాలు నడిపి హేతుబద్దతకు కొలమానంగా



సంఘసంస్కర్తగా, రాజకీయవేత్తగా, అణిచివేత అనేది ఎ స్థాయిలో ఉన్న అదినాకు బద్ద శత్రువేనని గర్జించిన యోధుడు అని కొనియాడారు.1919నుండి 1925వరుకు స్వతంత్ర పోరాటంలో కూడా పాల్గొన్నారని తెలిపారు, తదుపరి స్వాతంత్రం కన్నా సమానత్వం ముఖ్యమని అన్ని కులాలకు దేవాలయాల్లో ప్రవేశం ఉండాలని అంటరాని అంతం కావాలని నిరంతరం వాదించేవారన్నారు. ఈ భారత దేశంలోని ప్రజలందరూ సామాజికంగా అభివృద్ధి సాధించాలన్నా, సమాన అవకాశాలు పొందాలన్నా బ్రాహ్మణుల ఆధిపత్యం అంతమైతేనే సాధ్యమవుతుందని బ్రాహ్మణవాదానికి వ్యతిరేకంగా పోరాడారని తెలిపారు.అతను తనకున్న అన్ని వనరులను %-% భౌతిక, మానసిక, న్కైతిక %-% ప్రజల కోసమే వెచ్చించారన్నారు. తన సంపాదనంతటినీ అనేక సేవా సంస్థలకు ఇచ్చి, తాను నమ్మిన సామాజిక మార్పు ప్రజలలో తెచ్చేందుకు కృషి చేశారని తెలిపారు.ఆయన పోరాట పలితంగానే 1967 నుండి నేటి వరకు తమిళనాడు రాష్ట్రాన్ని అత్యధికంగా బీసీలు పాలిస్తున్నారని అన్నారు. ఆయన నినదించిన ఆత్మగౌరవాన్ని తమిళనాడులో వెనుకబడ్డ ప్రజలు అనుభవిస్తున్నారని, పెరియార్ భావజాలాన్ని తెలంగాణ రాష్ట్రంలో కూడా వ్యాప్తి చేసి బహుజనులు ఏకం చేయాల్సిన ఆవశ్యకత అన్ని ప్రజాసంఘాల నాయకులపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ ఎన్టిపిసి పట్టణ కమిటీ సభ్యులు చీమల ఆనంద్, ఈదునూరి మల్లేష్, చందనగిరి ప్రమీల, చీమల సునీత, దొడ్డే శ్రీనివాస వర్మ, రాగం శ్రీనివాస్, స్వామి, ఈదునూరి రాజేశం, ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

# అనవసరపు విమర్శలు మానుకోవాలి

**కార్మికులే తగిన బుద్ధి చెబుతారు.**

**బాధితులకు సహాయంలో రాజకీయాలు అవసరం లేదు.**

**యాజమాన్యం ఏక పక్ష నిర్ణయాలు తీసుకోవద్దు.**

**కోడ్ ఆఫ్ డిసిప్లేన్ ననుసరించి పని చేయాలి.**

**అగ్ని ధార న్యూస్,( రామగుండం) :** సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి పై అనవసరపు విమర్శలు చేయడం మానుకోవాలని, లేకుంటే కార్మికులే తగిన బుద్ధి చెబుతారని హెచ్చెమ్మెస్ నాయకులు రియాజ్ అహ్మద్ కు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి వై.వి.రావు, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి లు పేర్కొన్నారు. మంగళవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన ప్రెస్ మీట్ లో వారు పాల్గొని మాట్లాడుతూ సింగరేణి లో గుర్తింపు సంఘం ఏఐటీయుసి గెలిచి ఎనిమిది నెలల తర్వాత యాజమాన్యం, ఆర్.ఎల్.సి గుర్తింపు పత్రం ఈ నెల 9 న ఏఐటియుసి నాయకులకు ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. ఈ విషయం లో హెచ్చెమ్మెస్ నాయకులు రియాజ్ అహ్మద్ ఏఐటియుసి కి ఇచ్చిన గుర్తింపు పత్రం చెల్లదని లేకుంటే సొమ్మ బిళ్ళ అని వెటకారంగా, విజ్ఞత లేకుండా మతి భ్రమించి మాట్లాడడం సిగ్గుండాలని వారు విమర్శించారు. యాజమాన్యం, ఆర్.ఎల్.సి ఇచ్చిన గుర్తింపు పత్రం ఏఐటియుసి కి ఇస్తే చెల్లదని, ఓడిపోయిన హెచ్చెమ్మెస్ కు ఇస్తే చెల్లుతుందా అని వారు ప్రశ్నించారు. వరద బాధితులకు సహాయం విషయం లో యాజమాన్యం గుర్తింపు సంఘం, ప్రాతినిధ్య సంఘం




అధికారుల సంఘం కు రికవరీ కోసం నోటీసు ఇచ్చారని, దాని పై సంఘాల అభిప్రాయం కోరారని, దాని పై ఏఐటియుసి కార్మికులకు చెప్పి రికవరీ చేయాలని సూచించడం జరిగిందని, గతంలో ఎన్నో సార్లు వరద బాధితులకు సహాయం చేసిన చరిత్ర సింగరేణి కార్మికులకు ఉందని, దాని పై హెచ్చెమ్మెస్ నాయకులు రియాజ్ అహ్మద్ రాజకీయం చేస్తూ కార్మికులను రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని వారు పేర్కొన్నారు. గెలిచిన సంఘాలకు నోటీసులు ఇవ్వకుంటే ఓడిన సంఘాల కు వరద బాధితులకు సహాయం కోసం ఇస్తదా అని వారు ప్రశ్నించారు. ఏదైనా కోడ్ ఆఫ్ డిసిప్లేన్ ననుసరించి నిర్ణయాలు జరుగుతాయని, అందులో ఎలాంటి భేషజాలు లేవని వారు పేర్కొన్నారు. క్వార్టర్ ల జనరల్ కౌన్సెలింగ్ ప్రక్రియ కోర్టు పరిధిలో ఉన్నందున ఆలస్యం అవుతుందని, అది కూడా త్వరలో పరిష్కారం అయ్యే విధంగా ఏఐటియుసి యాజమాన్యం తో మాట్లాడి కృషి చేస్తామని వారు తెలిపారు. సింగరేణి లో ఈ.పి.ఆపరేటర్ల సమస్యలను అక్టోబర్ లో జరిగే స్ట్రక్చర్ సమావేశాల్లో పరిష్కారం కోసం కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. దీపావళి బోనస్ గురించి ఈ నెల చివర్లో కోల్ కతా లో జరిగే స్టాండర్డైజేషన్ సమావేశంలో లక్ష రూపాయలు చెల్లించాలని ఏఐటియుసి డిమాండ్ చేస్తుందని వారు తెలిపారు. సింగరేణి లో గుర్తింపు సంఘం తో కోల్ ఇండియా లో వేజ్ బోర్డు మెంబర్ గా ఏఐటియుసి పర్మనెంట్ మెంబర్ అని వారు తెలిపారు, హెచ్చెమ్మెస్ ఆల్టర్ నేట్ మెంబర్ అని వారు తెలిపారు. సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించే సత్తా ఏఐటియుసి కి మాత్రమే ఉందనే విషయాన్ని ఆయన గ్రహించి, ఏఐటియుసి పై అవాకులు చవాకులు, దుష్ప్రచారం చేస్తూ కార్మికుల ను తప్పుదోవ పట్టించే విధంగా హెచ్చెమ్మెస్ నాయకులు రియాజ్ అహ్మద్ మానుకొని, తన మానసిక స్థితిని మెరుగు పరుచుకుని మసలు కోవాలని వారు సూచించారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీనివాస్, నాయకులు జూపాక రాంచందర్, ఎస్ వెంకట్ రెడ్డి, ఎం.ఎ. గౌస్, ఎం.చక్రపాణి, దొంత సాయన్న, ఎజ్జ రాజయ్య, ఇనుముల రాజమొగిలి, తాళ్ళపెల్లి శ్రీనివాస్, ఏ.వి.ఎస్ ప్రకాశ్, పడాల కనకరాజు, బుర్ర భాస్కర్, మాటేటి శంకర్, కలవల జగన్ ఆఫీసు కార్యదర్శి తొడుపునూరి రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వం



**నియోజకవర్గ స్థాయిలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు సహకరించాలి**

**కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని పేదవారికి అందుతాయి**

**రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్**

**అగ్నిధార న్యూస్,( రామగుండం):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలు తీర్చే ప్రజా పాలన ప్రభుత్వమని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం రైతులకు చేసిన రుణమాఫీ పెద్ద బోకర్స్ అని విమర్శించారు పేదల పక్ష నా కొట్లాడే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయలు వరకు రుణమాఫీ చేయడం జరిగింది అన్నారు అందని వాళ్లకు కూడా అందుతాయి 2014 సంవత్సరంలో ఏర్పాటు అయినా టిఆర్ఎస్ గవర్నమెంట్ రైతులకు ఇక కాలంలో రుణమాఫీ చేస్తామని రైతులకు మోసం చేసిందని బిఆర్ఎస్ గవర్నమెంట్ హయాంలో రైతులు పండించిన వడ్లను రైస్ మిల్లర్లో కుమ్మక్కై కమిషన్ల రూపంలో రైతులకు రక్తాన్ని తాగారని అన్నారు 31 వేల కోట్ల రూపాయలను రైతులకు రుణమాఫీ చేయడం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైందని తెలిపారు. పాలకుర్తి మండలం బసంత్ నగర్ లోని కేశోరాం సిమెంట్ ఫ్యాక్టరీలో నిర్వహించిన విశ్వకర్మ పూజలలో ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీ అభివృద్ధితో పాటు అందులో పని చేసే అధికారులు, ఉద్యోగులు సుఖ సంతోషాలతో ఉండాలని పూజించారు. అనంతరం అధికారులను, ఉద్యోగులను కలిసి అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు ఉద్యోగుల విషయంలో సానుకూలంగా ఉండాలని సూచించారు. ప్లాంటు మనుగడకు ఐక్యతగా కృషి చేయాలన్నారు. ఎమ్మెల్యే వెంట ఫ్యాక్టరీ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కేశోరాం పర్మినెంట్ యూనియన్ అధ్యక్షులు బయ్యపు మనోహర్ , వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, కార్పొరేటర్ మహంకాళి స్వామి ,కార్పొరేటర్ ముస్తఫా, మాజీ కార్పొరేటర్ రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలరాజ్ కుమార్ , యూనియన్ నాయకులు,కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు

# గ్రామాభివృద్ధికి తన వంతు కృషి చేస్తా



**కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండలం పడకల్ గ్రామంలో అండర్ డ్రైనేజ్ లేక గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్నామని గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి దృష్టికి తీ సుకుపోవడం జరిగింది. వెంటనే స్పందించిన డో %శీ% కూరి ప్రభాకర్ రెడ్డి అండర్ డ్రైనేజ్ నిర్మాణం కోసం 10 మేన్ హెూల్స్ తన సొంత డబ్బులతో తెప్పించి గ్రామ నాయకులు ప్రజల సమక్షంలో అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో, మాజీ ఎంపీటీసీ జోగు రమేష్, వెంకటాపూర్ మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్, సంఘయపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు ద్యాప తిరుపతి రెడ్డి, బురిగల నరసింహ,మాజీ వార్డు సభ్యులు రమేష్ ,పెద్దయ్య యాదవ్, తిరుపతయ్య గౌడ్, రామస్వామి, ఎండి గౌస్, %శ్రీ% నరసింహ, రమేష్, కృష్ణ ,బషీర్ ,ఖలీల్, జ్వరం కృష్ణ సాకలి సత్తయ్య జోగు విజయ కుమార్, జోగు రామచంద్రుడు, బి కర్ణాకర్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండల పరిధిలోని దేవుని పడకల్ గ్రామంలో ఒక్కి మణెమ్మ ఆనారోగ్యంతో భదపడుతూ మరణించడం జరిగింది. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కుమ్మరి శుకర్ ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ మాజీ రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మల్లేష్ కు తెలియజేయడం జరిగింది. బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియపరుస్తూ తన ట్రస్టు ద్వారా 3000 రూపాయలు వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. గ్రామ నాయకుడు మల్లేష్ తన వంతుగా 3000 మూడు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో, మాజీ వార్డు సభ్యులు వెంకటేష్, కావలి నారాయణ, గణేష్, అంబటి లక్ష్మయ్య, మేస్త్రీ రాములు, పులిజాల మాదగిరి, తదితరులు పాల్గొనడం జరిగింది.

# రాచరిక పాలన అంతం

### ప్రజాపాలనగా రూపుదిద్దుకున్నా ఎన్ ప్రీతం.

**అగ్నిధారన్యూస్ వనపర్తి జిల్లా :** సెప్టెంబర్ 17, 1948లో తెలంగాణ భారతదేశంలో విలీనమై రాచరిక పాలన నుండి ప్రజా పాలన దిశగా పురుడు పోసుకుంది అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రజా పాలన దినోత్సవం గా జరుపుకుంటుందని రాష్ట్ర ఎస్సీ సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ ఎన్ . ప్రీతం అన్నారు. మంగళవారం ఐ.డి. ఒ.సి వనపర్తి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో ప్రీతమ్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ విమోచన పోరాటంలో అసువులు బాసిన అమర వీరుల స్థూపానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డితో కలిసి వేదికను పంచుకొని జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. చరిత్రలో 1948వ సంవత్సరం సెప్టెంబర్ 17వ తేదీకి ఒక విశిష్టత ఉంది. 77సంవత్సరాల క్రితం ఇదే రోజున మన తెలంగాణ భారతదేశంలో అంతర్భాగంగా మారింది. రాచరిక పరిపాలన నుండి ప్రజాస్వామ్య దశలోకి పరివర్తన చెందింది. అందుకే ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం ఘనంగా జరుపుకుంటున్నారు.తెలంగాణ చరిత్ర ఈనాటిది కాదు, క్రీస్తు పూర్వం నుంచే ఈ గడ్డ మీద అభివృద్ధి చెందిన నాగరికత ఉంది. వేల ఏండ్ల చరిత్రలో ఎంతోమంది పాలించారు. భూస్వాముల దగ్గర బానిసలుగా బతకాల్సిన పరిస్థితి. అలాంటి పరిస్థితులను ఎదిరించి నిలవడానికి ఎన్నో పోరాటాలు చేయాల్సి వచ్చిందనీ,అందులో ముఖ్యమైనది 1946 లో ప్రారంభమయిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అప్పటి పోరాటంలోఎందరో ప్రాణాలను కోల్పోవడం జరిగిందనీ,ఒక వైపు రైతాంగ పోరాటం జరుగుతున్న సమయంలోనే 1947లో మన దేశానికి స్వాతంత్ర్య%శీ% వచ్చిందనీ,1947 నాటికి ఐదు వందల సంస్థానాలు ఇండియన్ యునియన్ లో కలిసిపోయాయి కాని హైదరాబాద్, జునాఘడ్, కాశ్మీర్ మాత్రం స్వతంత్ర%శీ%గా ఉండేందుకు ఇష్టపడ్డాయి. కాని సంస్థానం లోని ప్రజలకు మాత్రం భారతదేశంలో కలవాలని ఉండేది. దీంతో దేశానికి తొలి హెం మంత్రి అయిన సర్దార్ వల్లభ బాయ్ పటేల్ ప్రదర్శించిన చాక చాక్యం వలన సంస్థానాలు భారత దేశంలో కలిసిపోయి దేశం ఏకీకృతమైనది. ఈ విధంగా సెప్టెంబర్ 17, 1948న తెలంగాణ ప్రజలకు స్వాతంత్ర్యం లభించింది. కావున ఈ రోజు తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలను రాష్ట్రమంతటా ఘనంగా జరుపుకోవడానికి నిర్ణయించి కార్యక్రమాలను చేయడం జరుగుతున్నదన్నారు ప్రీతం.ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రజాసమస్యల పరిష్కారంలో ముందుందనీ, ప్రజాప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు అభయహస్తం హామీలను ఒక్కొక్కటిగా అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేయడం ప్రారంభించింది. గ్రామ సభలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి పథకాలు అమలు చేస్తున్నాం.

**మహాలక్ష్మి పథకం:**రాష్ట్రంలో ఆడపడుచులు, ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ప్రభుత్వం అమలుచేస్తోంది. మహిళలు పైసా ఖర్చు లేకుండా రాష్ట్రంలో ఎక్కడినుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే సౌలభ్యం ఈ పథకం ద్వారా లభిస్తోంది. జిల్లాలో ఇప్పటివరకూ 95లక్షల మంది మహిళలు ఈ ఉచిత రవాణా సౌకర్యాన్ని వినియోగించుకున్నారు.

నానాటికీ పెరుగుతున్న ధరల ప్రభావం పేద ప్రజల పై పడరాదన్న సంకల్పంతో మహాలక్ష్మి పథకం కింద కేవలం 500 రూపాయలకే వంటగ్యాస్ సరఫరా చేసే కార్యక్రమాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోంది. ఈ పథకం కింద జిల్లాలో 74,918 మందికి లబ్ధి చేకూరుతోంది. ఇప్పటివరకూ 37,373 మంది వినియోగదారులకు 37,373 గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేయడం జరిగింది. దీనికి గాను ప్రభుత్వం 103.50 లక్షల సబ్సిడీ అందించింది.

**రాజీవ్ ఆరోగ్యశ్రీ:**ఈ పథకాన్ని మరింత పకడ్బందీగా అమలు చేయడంతో పాటు, ఈ పథకం కింద పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించాలన్న లక్ష్యంతో, రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని 5లక్షల రూపాయల నుంచి 10 లక్షల రూపాయలకు పెంచి అమలుచేస్తున్నాం. ఈ పథకం వల్ల వనపర్తి జిల్లాలో 6,824 మంది పేదలు చికిత్సలు పొందగలిగారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం క్రింద డయాలసిస్ రోగులకు చికిత్స పూర్తి ఉచితంగా అంధించబడుతుంది.

**ఇందిరమ్మ ఇళ్ళు పథకం ..**నిరుపేదలు ప్రతి ఒక్కరికీ సొంత ఇంటి కల నిజం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ లక్ష్యాన్ని సాధించే క్రమంలో ఇందిరమ్మ ఇళ్ళ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తోంది. ఈ పథకం కింద ఒక్క సంవత్సరంలోనే 4 లక్షల 50వేల గృహాలు నిర్మించ తలపెట్టాం. ఈ పథకం కింద ప్రతి నియోజకవర్గంలో 3,500 గృహాలు నిర్మించడం జరుగుతుంది. అర్హులైన నిరుపేదలకు స్వంత స్థలంలో ఇల్లు కట్టుకునేందుకు 5 లక్షల రూపాయలు ఎస్ టి ఎస్ సి లకు 6 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తుంది.

**గృహజ్యోతి పథకం:**ఈ కార్యక్రమం కింద 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగదారులకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తోంది. జిల్లాలో ఇప్పటి వరకూ 73,475 మందికి జీరో బిల్లులు జారీచేయడం జరిగింది. మొత్తం 1,27,295 కుటుంబాలకు ఈ పథకంతో లబ్ధి చేకూరుతోంది. ఈ పథకం కింద ఇప్పటివరకూ ప్రభుత్వం 18,94,602 రూపాయలు సబ్సిడీ అందజేసింది.

**రైతు భరోసా:**తెలంగాణ రైతులు దేశానికే ఆదర్శంగా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం సరికొత్త ప్రణాళికలను రూపొందిస్తోంది. రైతుల సంక్షేమానికి, వ్యవసాయ పురోగతిగా అవసరమైన కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నది. రైతు భరోసా, రైతుల రుణమాఫీ పథకాల అమలుతో పాటు వ్యవసాయ కమీషన్ ఏర్పాటు చేయడం జరిగినది.రైతులకు సీజన్ ప్రారంభంలోనే విత్తనాలు, ఎరువులకు పెట్టుబడి సహాయం అందించాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా పథకంను ప్రారంభించడం జరిగినది. ఈ పథకంలో భాగంగా జిల్లాలో యాసంగి 2023-24 సీజన్ కు సంబందించి ఇప్పటివరకు ఒక లక్ష 74వేల 993 మంది రైతులకు ఎకరాకు ఐదు వేలు రూపాయలు చొప్పున 180 కోట్ల 50 లక్షల 80 వేల 540 రూపాయలు వారి ఖాతాలలో జమ చేయడం జరిగినది.

**సన్న వడ్లకు రూ.500 బోనస్:** మన రాష్ట్రంలో వరి సాగు చాలా విస్తారంగా జరుగుతోంది. కానీ, పండిన పంటకు సరైన గిట్టుబాటు ధర రాక రైతన్నలు తీవ్రంగా నష్టపోతున్నారు. రాష్ట్రంలో సన్నరకం వరి ధాన్యం సాగును ప్రోత్సహించేందుకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

**రైతన్నలకు 2 లక్షల వరకూ రుణ మాఫీ...**దేశంలో ఎన్నడూ జరగని రీతిలో ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల రూపాయల వరకూ రైతుల రుణమాఫీ చేసి రాష్ట్ర ప్రభుత్వం చరిత్ర సృష్టించింది. రెండు లక్షల రూపాయల వరకూ ఏకకాలంలో రుణం మాఫీచేయడంతో రాష్ట్రంలోని రైతాంగం పండుగ జరుపుకుంటున్నారు. జిల్లాలో రైతు రుణమాఫీ పథకం క్రింద ఇప్పటివరకు 3 విడతలలో 53,244 మంది రైతన్నలకు 423 కోట్ల 8 లక్షల రూపాయల రుణమాఫీ జరిగింది.పల్లెలు దేశాభివృద్ధికి పట్టుగొమ్మలు అని మహాత్మాగాంధీ చెప్పినట్లు గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తూ ప్రతిష్టాత్మకంగా గ్రామాలను, స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్ది, ప్రజల ఆరోగ్యం పెంపుదలతో పాటు, స్వయం సమృద్ధి సాధించుటకు గాను, రాష్ట్ర ప్రభుత్వం వినూత్నంగా ప్రవేశ పెట్టిన “స్వచ్ఛదనం-పచ్చదనం” కార్యక్రమం జిల్లాలో మంచి ఫలితాన్ని ఇచ్చింది. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ప్రజలు, ప్రజా ప్రతినిధులు, యువత, మహిళలు, అధికారులు పెద్ద ఎత్తున భాగస్వాములై గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దడం జరిగింది.విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు, తెలంగాణలో విద్యా వ్యవస్థను మెరుగు పరచడానికి “తెలంగాణ విద్యా కమిషన్” ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అంగన్వాడిలను ప్రీ ప్రైమరీ స్కూళ్లుగా మార్చబోతున్నాం. ప్రాథమిక పాఠశాలలు మొదలు విశ్వవిద్యాలయాల వరకూ నాణ్యమైన విద్యాబోధన, నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పనకు ఒక మిషన్ మోడ్ లో చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. పాఠశాలలు తెరిచిన రోజునే పిల్లలందరికీ యూనిఫారాలు, పాఠ్యపుస్తకాలు అందజేశాం. అమ్మ ఆదర్శపాఠశాలల కమిటీల ద్వారా మౌలిక వసతులు కల్పిస్తున్నాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల కోసం ప్రతి నియోజకవర్గంలో ఒకే ఆవరణలో 25 ఎకరాల స్థలంలో ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్లను,నిర్మించబోతున్నామని తెలిపారు.అమర వీరుల కుటుంబ సభ్యులకు శాలువా, పూల మాలతో సత్కరించారు.బాలభవన్, కే.జి.బి.వి విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నది.జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో పాటు నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పి. మహేష్, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దిన కార్యక్రమం.



**అగ్నిధార(రామగిరి మండలం):**ఎద్దపల్లి జిల్లా రామగిరి మండలం తెలంగాణ విమోచన సెప్టెంబర్17 ను ఘనంగా నిర్వహించిన రామగిరి బిజెపి నాయకులు అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా ప%శీ%డ్లు పంపిణీ చేశారు.రామగిరి మండలం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో సెంటనరి కాలనీ లోని తెలంగాణ చౌరస్తా లో జాతీయ జెండాను ఎగురవేశారు.బిజెపి మండల అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ మాట్లాడుతూ 1947 ఆగస్టు15న భారతదేశానికి స్వాతంత్రం వస్తే తెలంగాణ ప్రాంతం నిజాం చేతులలో హైదరాబాద్ సంస్థగా ఉండేది అప్పుడు 500 పైచిలుకు సంస్థానాలను భారతదేశంలో విలీనం చేశారు.హైదరాబాద్ కు చెందిన నిజాం నవాబు మాత్రం హైదరాబాద్ కేంద్రంగా కర్ణాటక లోని రెండు జిల్లాలు మహారాష్ట్ర లోని మూడు జిల్లాలు సంస్థానంగా ఉండేది అప్పుడు జరిగిన పోరాటం భారతదేశంలో విలీనం చేయాలని చాకలి ఐలమ్మ దొడ్డు మరియు కొమురయ్య చాలా మంది ఉద్యమకారులు నిజాం రజాకర్ల మీద పోరాటం చేశారు. రజాకార్లు హిందూ మహిళలను వివస్త్రగా చేసి బతుకమ్మలు ఆడించారు.పోరాటం చేసే వాళ్ళని చేతులు నరికారు.వందలాది మంది ఉద్యమకారులను రజాకార్లు కాల్చి చంపారు.భారతదేశం అంతా పండగ చేసుకుంటే తెలంగాణ ప్రజలు మాత్రం రజాకార్ల చేతిలో మట్టిపాలు అయ్యగారు వారి ఆగడాలు మహిళల పట్ల తెలంగాణ ప్రజల పట్ల చిత్ర విచిత్రంగా ఉండేటివి అప్పుడు ఉప ప్రధానిగా ఉన్న ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ పోలో ఆపరేషన్ అని పెట్టి రజాకారులందర్నీ భారతదేశం మిలిటరీ ద్వారా ఏరి పారేశారు. అప్పుడు ఉన్న నిజాం సర్దార్ వల్లభాయ్ పటేల్ ముందు లొంగిపోయారు.హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేస్తున్నట్టు ప్రకటించారు. సెప్టెంబర్ 17 తర్వాత తెలంగాణ ప్రాంతానికి విమోచన జరిగింది ఆ తర్వాత సమైక్య రాష్ట్రంలో ఉన్న మనం తెలంగాణ ఉద్యమం గురించి అనేకమంది పోరాటం చేసి 1400 మంది అమరులయ్యారు. 2013 తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉద్యమ సమయంలో టిఆర్ఎస్ అధినేత కేసిఆర్ తెలంగాణ వచ్చిన తర్వాత అధికారికంగా చేస్తామని చెప్పి చేయక పోవడం అమరవీరులను అవమానపరిచినట్టే 2023 కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి మేము కూడా విమోచన దినోత్సవాన్ని అధికారికంగా చేస్తామని చెప్పి కేవలం సెప్టెంబర్ 17న ప్రజాపాలనగా గుర్తించారు.టిఆర్ఎస్ కాంగ్రెస్ తెలంగాణ అమరవీరుల త్యాగాన్ని అవమానపరిచినట్టే అని బిజెపి నాయకుడు అన్నారు.బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో సెప్టెంబర్ 17న అధికారికంగా చేస్తాం అన్నారు.మరియు విశ్వకర్మ జయంతి ని కూడా ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ పట్టణ అధ్యక్షుడు తీగల శ్రీధర్ మొగిలి భరత్ శ్రీకాంత్ రాము మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అయంలో ఎందుకు ఏర్పాటు చేయలేదు

### రాపోతు అనిల్ గౌడ్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యువజన కాంగ్రెస్ తాలూకా అధ్యక్షుడు రాపోతూ అనిల్ గౌడ్ మాట్లాడుతూ, బి ఆర్ ఎస్ నాయకులు పాలాభిషేకాలు చేసేముందు గడిచిన పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఎందుకు సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయలేకపోయారని ఆత్మ పరిశీలన చేసుకోవాలని యువజన కాంగ్రెస్ తాలూకా అధ్యక్షుడు రాపోతు అనిల్ గౌడ్.అన్నారు. తెలంగాణ సెంటిమెంట్ తో గద్దెనెక్కిన బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం గడచిన పదేళ్లలో దానిని మరిచి తోడేళ్లలా తెలంగాణను దోచుక తిన్నారని తెలిపారు. వారికి తెలంగాణ అనే పదాన్ని కూడా పలికే అర్హత కూడా లేదని తెలిపారు. ప్రజలు ఆ పార్టీని చీదరించుకున్న తర్వాత మళ్లీ ఇప్పుడు తెలంగాణ సెంటిమెంట్ ను రాజేసి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సచివాలయంలో లోపల తెలంగాణ తల్లి విగ్రహాన్ని డిసెంబర్ 9 వరకు ఏర్పాటు చేస్తామని అన్నారు. భారతరత్న , మాజీ ప్రధాని, ఈ దేశంలో కంప్యూటరైజేషన్, టెలికమ్యూనికేషన్ వ్యవస్థలను తీసుకువచ్చి ఈ దేశాన్ని నూతన టెక్నాలజీ రంగం పైపు పరుగులు పెట్టించిన నేత రాజీవ్ గాంధీ ఈ దేశం భవిష్యత్తు కేవలం యువత చేతిలోనే ఉందని వారికి 18 సంవత్సరాలకే ఓటు హక్కును కల్పించిన గొప్ప నేత రాజీవ్ గాంధీ అలాంటి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని సచివాలయంలో ఏర్పాటు చేస్తే బిఆర్ఎస్ నేతలు అక్కసు వెళ్ళగక్కడం సిగ్గుచేటు అన్నారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మతిస్థిమితం కోల్పోయాడని, ఆయన ఎర్రగడ్డ పిచ్చాసుపత్రిలో చేరాలని అనిల్ గౌడ్ సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై మరొకసారి ఇష్టం వచ్చినట్లు మాట్లాడి , కాంగ్రెస్ కార్యకర్తల సహనాన్ని పరీక్షించవద్దు అని తెలిపారు.ఈకార్యక్రమంలో,యువజన కాంగ్రెస్ తాలూకా అధ్యక్షుడు జంగయ్య గౌడ్,మండల అధ్యక్షుడు బాల్ రాజ్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు



**అగ్నిధారన్యూస్,( రామగుండం) :** ప్రజాపాలన దినోత్సవ వేడుకలను రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్, మొదట పోలీస్ గౌరవ వందనం స్వీకరించి పోలీస్ కమిషనరేట్ కార్యాలయం భవనం వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం అధికారులకు, సిబ్బందికి పోలీస్ కమిషనర్ ప్రజాపాలన దినోత్సవ వేడుకల శుభాకాంక్షలు తెలియజేసారు. ఈకార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏఆర్ ఏసీపీ సురేంద్ర, ఆర్ఐ దామోదర్,ఆర్ఎస్ఐ శ్రావణి, వెంకట్, సీపీఓ సిబ్బంది, వివిధ వింగ్స్ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్పెషల్ క్యాంపెయిన్ 4.0 కార్యక్రమాన్ని ప్రారంభించిన.ఆర్జి త్రీ జి.ఎం:నరేంద్ర సుధాకర్ రావు.

**అగ్నిధార(రామగిరి మండలం) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రామగుండం అర్జీ త్రీ పరిధిలో కేంద్ర ప్రభుత్వ బొగ్గు మంత్రిత్వ వారి ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ రంగ సంస్థలలో సెప్టెంబర్16 నుండి 30 వరకు అక్టోబర్ 2 నుండి 31 అక్టోబర్ తేదీ వరకు స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 4.0 ను సింగరేణి వ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన కార్యక్రమాన్ని మంగళ వారం జి.ఎం కార్యలయం నందు రామగుండం త్రీ ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముఖ్య అతిథిగా హాజరై స్వచ్ఛత ప్రతిజ్ఞతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ శుభ్ర పరచ వలసిన కార్యాలయాలు, వాటి సుందరీకరణ, చెత్తను గుర్తించి పడ వేయడం,సరియైన పద్ధతులలో రికార్డులను భద్ర పరచడం,తదితర అంశాల పై కార్యక్రమం నిర్వచించడం జరుగు తుందని స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ కార్య క్రమములో సెప్టెంబర్ 16 నుండి 30 సెప్టెంబర్ తేదీ వరకు అవసరమైన క్లీనింగ్ చేసి భద్రపర్చ వలసిన పని స్థలాలను,ఆఫీస్ ఫైల్స్ గుర్తించడం,02 అక్టోబర్ నుండి 31 అక్టోబర్ తేది వరకు గుర్తించబడిన టార్గెట్ లను పూర్తి చేయడం,క్లీనింగ్ ముందు మరియు తరువాత పోటోలను తీయడం వాటి రికార్డ్స్ భద్రపరచాలని వారు సూచించారు.

స్వచ్ఛత కార్యక్రమం జరిగినప్పుడే కాకుండా ఎల్లపుడు మన పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ఎస్వోటు జి.ఎం జి.రఘుపతి, ఫైనాన్స్ ఎజిఎం పి.శ్రీనివాసులు, పర్యావరణ అధికారి పి.రాజారెడ్డి, డిజిఎం ఐఈడి కె.చంద్రశేఖర్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం అధికారులు జనార్ధన రెడ్డి, బి.వి.సత్యనారయణ, రాజేంద్ర ప్రసాద్, ఐలయ్య, షబ్బిరుద్దీన్ తో పాటు ఇతర విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



**అగ్నిధార న్యూస్, ధర్మసాగర్:** విశ్వకర్మ జయంతి వేడుకలను విశ్వబ్రాహ్మణులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో విశ్వకర్మ జయంతి సందర్భంగా వేద పండితుల ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణులు విశ్వకర్మకు పూజలు నిర్వహించి హెూమాన్ని కాల్చారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు, యువకులు పిల్లలు పాల్గొన్నారు.

## చిన్నారులను పరామర్శించిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు





**అగ్నిధార న్యూస్ మంథని :** కరీంనగర్ లో సాయి సింధు ఆసుపత్రిలో మంథని మండలం స్వర్ణపల్లి గ్రామానికి చెందిన కొరవెన దేవన్ష్, నలుబోతుల మానస రెండు రోజుల క్రితం వీది కుక్కల దాడిలో గాయపడగా సాయి సింధు ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా చిన్నారులను పరామర్శించిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆస్పత్రి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

## సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి



### మున్సిపల్ చైర్మన్ యడ్మ సత్యం

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి):** కల్వకుర్తి పట్టణంలోని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మున్సిపల్ చైర్మన్ యడ్మ సత్యం ఆధ్వర్యంలో, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు కల్వకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పిలుపు మేరకు కల్వకుర్తి పట్టణంలోని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం పై తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో, బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు విజయ్ గౌడ్, కౌన్సిలర్ సూర్యప్రకాష్ రావు, మధు, మనోహర్ రెడ్డి, నాయకులు డొక్కా లింగం, దారా మొనీ గణేష్, పురుషోత్తం, భీమయ్య, సురేష్, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ విగ్రహాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ నాయకులు ధర్నా



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** వెల్దండ మండల బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం కోసం కేటాయించిన స్థలంలో కాంగ్రెస్ పార్టీ రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడాని నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు కల్వకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పిలుపు మేరకు కల్వకుర్తి నియోజకవర్గంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, మాజీ సర్పంచ్ అంజయ్య , మాజీ ఉప సర్పంచ్ లు నిరంజన్, నరసింహా,కొప్పు కృష్ణయ్య, మండల యూత్ అధ్యక్షుడు జంగిలి యాదగిరి, మండల సీనియర్ నాయకులు జంగిలి ప్రసాద్, సిద్ధగోని రమేష్ గౌడ్, నాగేష్ ,శ్రావణ్ కుమార్,రవికుమార్ గౌడ్,కళాకారుడు వెంకట్, ఈదులపల్లి శ్రీనివాసులు, జంగిలి శ్రీనివాసులు, కోర్పూర్ కుమార్, ఎండీ జాపర్, కూన వెంకటయ్య ,రాజు, శేఖర్ పాల్గొన్నారు.

# వెల్జాల్ గ్రామంలో విశ్వకర్మ జయంతి వేడుకలు

## మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో స్థానిక బ్రహ్మ%శీ%గారి దేవాలయం లో విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఎంపిపి సి ఎల్ శ్రీనివాస్ యాదవ్ పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలకు విశ్వకర్మ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస మూర్తి,మాజీ సర్పంచ్ లు బోస్ వెంకటయ్య,లింగం గౌడ్,కార్యదర్శి శరత్ , విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు. రవి కుమార్ చారి, పాల్గుణ చారి,రవి చారి,సత్యం చారి,సిమ్మయ్య చారి,విష్ణుమూర్తి,శరత్ చారి, నాయకులు నరేందర్ గౌడ్, విజయ్ కుమార్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన లో భాగంగా జాతీయ జెండా ఆవిష్కరణ

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి):** కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన ప్రజపాలనలో భాగంగా ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన నడుస్తుంది అన్నారు. ఆరు గ్యారంటీ లు అమలు చేసే దిశగా కాంగ్రెస్ పార్టీ ఉంది అన్నారు. కార్యక్రమ ంలో మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ కౌన్సిలర్ ఏజస్, రా%శీ%రెడ్డి,బాలు,సురేందర్ రెడ్డి,రమాకాంత్,పడకంటి వెంకటేష్,తది తరులు పాల్గొన్నారు.

# ఎందరి త్యాగఫలమో తెలంగాణ రాష్ట్ర విమోచన



**అగ్నిధారన్యూస్,గోదావరిఖని** రామగుండం కార్పొరేషన్ కార్యాలయం ఆవరణలో జరిగిన ప్రజా పాలన దినోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్,ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ కి కార్పొరేషన్ నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, కమిషనర్ శ్రీకాంత్, కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... దొరలగడీల పాలన నుంచి సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని విమోచన చేశారన్నారు. అదేవిధంగా ఇక్కడున్న సింగరేణి ప్రాంతంలో ఉన్న ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజల పోరాటాలతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. తదనంతరం ఎందరో మహానుభావుల, యువకుల బలిదానాలను అర్థం చేసుకున్న సోనియమ్మ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని అన్నారు. రజాకార్లు,దొరల పాలన నుంచి నిన్నటిదాకా గడిల పాలనను అంతం చేసి కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన కొనసాగిస్తుందన్నారు. పదేళ్లపాటు తెలంగాణ ప్రాంతాన్ని లక్షల, కోట్లు దోచుకున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం గ్యారంటీ లతో పాటు సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో సఫలమయామని పేర్కొన్నారు. ప్రజా పాలనకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం నాంది పలికిందన్నారు. ఇదే క్రమంలో ఈ ప్రాంతంలో మరింతగా పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంతో రాచరికం అంతం

- ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ పథకాల అమలుకు చర్యలు.
- ఇందిరా మహిళా శక్తి ద్వారా ఆర్థిక ఎదుగుదలకు తోడ్పాటు.
- అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు.
- ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతులు.
- తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు.
- రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద.





**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి జిల్లా , సెప్టెంబర్ -17:** రాచరిక పాలన నుంచి ప్రజాస్వామ్యం దిశగా హైదరాబాద్ సంస్థానం విలీనమైన రోజున మనం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద ముఖ్య అతిథిగా పాల్గోన్నారు. మంగళవారం ఉదయం పోలీసు గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకావిష్కరణ చేసారు. అనంతరం తన సందేశాన్ని ఇచ్చారు. 1948 సంవత్సరం సెప్టెంబర్ 17వ తేదీన చరిత్రలో చాలా ప్రాముఖ్యత ఉందని, 76 సంవత్సరాల క్రితం ఇదే రోజున హైదరాబాద్ సంస్థానం రాచరిక పాలన నుంచి ప్రజాస్వామ్య భారత దేశంలో అంతర్భాగంగా మారిందని అన్నారు. తెలంగాణ ప్రజాస్వామిక స్వేచ్ఛను పొందడం కోసం ఆనాటి యావత్ సమాజం ఉద్యమించిందని, ఆదివాసీ యోధుడు కొమురం భీమ్, దొడ్డి కొమురయ్య, రావి నారాయణ రెడ్డి, స్వామి రామానంద తీర్థ, భీంరెడ్డి నర్సింహారెడ్డి, చాకలి ఐలమ్మ, ప్రజా ఉద్యమానికి సేనాధిపతిగా నిలిచిన ఆరుట్ల రామచంద్రారెడ్డి, ఆరుట్ల కమలాదేవి, బొమ్మగాని ధర్మభిక్షం గౌడ్, దేవులపల్లి వేంకటేశ్వర్ రావు, బద్దం ఎల్లారెడ్డి వంటి ప్రజా నేతల త్యాగాలను సగర్వంగా స్మరించుకుందామని, తమ అక్షరాలతో ప్రజల్లో ఉత్తేజాన్ని నెలకొల్పిన సురవరం ప్రతాపరెడ్డి, ప్రజాకవి కాళోజి, మగ్దూం మొహియుద్దీన్, దాశరథి కృష్ణమాచార్య, సుద్దాల హనుమంతు, బండి యాదగిరి, షోయబుల్లాఖాన్ వంటి సాహితీ మూర్తులకు ఘనమైన నివాళులర్పిద్దామని అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం

ఆర్థిక క్రమశిక్షణను పాటిస్తూ ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీ పథకాలను అమలు చేసే దిశగా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 2 రోజుల వ్యవధిలోనే మహాలక్ష్మీ పథకం క్రింద మహిళలకు ఆర్టీసి బస్సులలో ఉచితంగా బస్సు ప్రయాణం సాకర్యం కల్పించామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా పథకాన్ని ప్రారంభించామని, రాష్ట్రంలోని పేదలకు గృహావసరాలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రభుత్వం గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించిందని అన్నారు. రైతు సంక్షేమమే ప్రథమ లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, ఏకకాలంలో రుణమాఫీ అంశాన్ని ప్రస్తుత ప్రజాప్రభుత్వం సుసాధ్యం చేసిందని, 2 లక్షల వరకు రైతులకు రుణమాఫీ చేశామని అన్నారు. మహిళలను ఆర్థికంగా ఎదిగేందుకు తోడ్పాటు అందించాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని రూపొందించి, వచ్చే 5 సంవత్సరాల కాలంలో దాదాపు లక్ష కోట్ల రుణాలు మహిళలకు అందేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రజలందరికి సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం యూనివర్సల్ హెల్త్ కేర్ పాలసీ రూపొందిస్తుందని, రాజీవ్ ఆరొగ్య శ్రీ పథకాన్ని బలోపేతం చేసిందని పెద్దపల్లి జిల్లాలోని స్థానిక యువతకు ఉపాధి లభించే విధంగా వివిధ కోర్సులలో అవరమైన శిక్షణ అందించేందుకు ఎంపిడిఓ ప్రాంగణంలో టాస్క్ సెంటర్ ను ఏర్పాటు చేశామని, యువత డ్రగ్స్, గంజాయి వంటి వాటికి అలవాటుపడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు, దీనిని నివారించేందుకు ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని అన్నారు. అనంతరం రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ మహిళా శిశు సంక్షేమ శాఖ, వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్ లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్, అదనపు కలెక్టర్లు జె .అరుణశ్రీ, శ్యాం ప్రసాద్ లాల్, డి.సి.పి. ఎం.చేతన, ఆర్.డి.ఓ. బి.గంగయ్య, కలెక్టరేట్ ఏ. ఓ. శ్రీనివాస్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకుల పాలాభిషేకం

## పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి.



అగ్నిధారన్యూస్, పెద్దపల్లి టౌన్:తెలంగాణ బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆదేశానుసారం, తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయు స్థానంలో, మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసినందుకు నిరసనగా, మంగళవారం రోజు పెద్దపల్లిలో పెద్దపల్లి పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పెద్దపల్లి నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది ష్లాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కెసిఆర్ ఏందో ముందు చూపు ఆలోచన భాగంగానే రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని, మరోవైపు తెలంగాణ రాష్ట్ర సాధనలో తమ ప్రాణాన్ని సైతం అర్పించిన అమరవీరుకు ప్రతీకగా అమరవీరుల జ్యోతిని ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. వీటి మధ్యలోనే తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లయితే తెలంగాణ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా ఉంటుందని ఉద్దేశంతో ఏర్పాటు చేయడానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పించడం జరిగింది అన్నారు. కావాలనే దురుద్దేశంతో,తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేసిన స్థలంలో మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడం శోచనీయం అన్నారు. తెలంగాణ ప్రజల నాలుగు కోట్ల మంది ఆకాంక్ష అక్కడ తెలంగాణ తల్లి విగ్రహం ఉండాలని. నాలుగు కోట్ల మంది ప్రజల ఆకాంక్షను పక్కనపెట్టి వారి స్వలాభం కోసం, గాంధీ కుటుంబానికి దగ్గర కావాలనే తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేసే స్థలం వద్ద రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టిన ఆ విగ్రహాన్ని రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలు తిరిగి కెసిఆర్ ని ముఖ్యమంత్రిగా ఎన్నుకుంటారని, అంతేకాకుండా ప్రజల ఆకాంక్షకు వ్యతిరేకంగా పెట్టిన విగ్రహాన్ని తొలగించి ప్రజల ఆకాంక్ష మేరకు ఏదైతే కోరుకున్నారో అదే స్థలంలో తిరిగి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఓదెల మాజీ జెడ్పిటిసి సభ్యులు గంట రాములు, పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు మార్కు లక్ష్మణ్, మున్సిపల్ కౌన్సిలర్ పూదరి చంద్రశేఖర్, రేవల్లి స్వామి, పిఎసిఎస్ డైరెక్టర్ లు మేకల కుమార్, ఈదునూరి జైపాల్, మెట్టు సమ్మయ్య గౌడ్, పట్టణ టిఆర్ఎస్ నాయకులు సయ్యద్ ముబీన్ ఉద్దీన్ , పెంచాల శ్రీధర్, మాజీ పెద్దపల్లి మండలం వైస్ ఎంపీపీ ముత్యాల రాజయ్య, పల్లె మధు, కమటం శ్రీధర్, ముత్యాల లక్ష్మణ్ గౌడ్, ఖాదర్, బొడ్డుపల్లి రామ్మూర్తి , మండల బి.ఆర్.ఎస్ నాయకులు సలేంద్ర రాములు, మాజీ సర్పంచ్ తీగల సదయ్య, తురకల మద్దికుంట మాజీ సర్పంచ్ సంజీవ రెడ్డి, గాండ్ల వెంకన్న, మూలసాల గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్, నిట్టూరు గ్రామ అధ్యక్షుడు తిరుపతి, హన్మంతునిపేట గ్రామ అధ్యక్షుడు కనకయ్య, కారంగుల అజయ్, సల్లు, బత్తుల లింగయ్య, నరేష్ గౌడ్, ఆవుల సంతోష్, పున్నం రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మనోభావాలు కించపరిచేలా పరిపాలన

**అగ్నిధారన్యూస్ (గోదావరిఖని)** తెలంగాణ సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడం తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరచడమేఅని తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరిచే విధంగా సీఎం రేవంత్ రెడ్డి పాలన సాగుతోందని, పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. మంగళవారం గోదావరిఖని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ... చిన్న రాష్ట్రాలతోనే ఆర్థిక పురోభివృద్ధి సాధ్యమని ఆర్టికల్-3 ద్వారా తెలంగాణ రాష్ట్రంఏర్పాటు జరిగిందని, ఆర్టికల్-3ని రూపొందించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారీ విగ్రహాన్ని సీఎం కేసీఆర్ తెలంగాణ సచివాలయం ఎదుట ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.

తెలంగాణ రాష్ట్రం కోసం అమరులైన అమరవీరుల కోసం అమరవీరుల స్మారక చిహ్నాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సచివాలయం ఎదుట తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం జరిగిందని, ఎన్నికల కోడ్ కారణంగా విగ్రహం పనులను ప్రారంభం చేయలేదన్నారు. తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా తెలంగాణ రాష్ట్రంతో గాని తెలంగాణ ఉద్యమానికి ఎలాంటి సంబంధం లేని,రాజీవ్ గాంధీ విగ్రహం తెలంగాణ తల్లి విగ్రహ స్థలంలో ఏర్పాటు చేయడం సరైంది కాదని అన్నారు. తెలంగాణ సెంటిమెంటుతో తెలంగాణ ప్రజల మనోభావాలను కించపరిచిన ఏ నాయకుడు నిలువలేదని రాబోయే కాలంలో ప్రజలు రేవంత్ రెడ్డి కి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. మంత్రి మాజీ కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ .. తెలంగాణ ఉద్యమంతో కానీ తెలంగాణ ప్రజలతో కానీ ఎలాంటి సంబంధం లేని రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని సచివాలయం ఎదుట ఎర్పాటు చేయడం తెలంగాణ ప్రజల మనోబావాలను దెబ్బతీయడమే అన్నారు. తెలంగాణ ఉద్యమ నేపథ్యం తెలంగాణ చరిత్ర సీఎం రేవంత్ రెడ్డి తెలియదన్నారు తెలంగాణ సచివాలయాన్ని కెసిఆర్ఎంత బ్రహ్మండంగా నిర్మాణం చేశారని సచివాలయం ఎదుట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహంతోపాటు అమరవీరుల స్తూపం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా సచివాలయం ఎదురుగా తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు కోసం నాటి క్యాబినెట్ తీర్మానం చేసిందని చెప్పారు. తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు కోసం తీర్మానం చేసిన స్థలంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి తెలంగాణ ఆత్మ గౌరవాన్ని కించపరిచారన్నారు. కెసిఆర్ కేటీఆర్ ను విమర్శించడం బూతులు తిట్టడం రేవంత్ రెడ్డి పని అని సిఎం విధి రౌడీలా గల్లి లీడర్ లగా ప్రవర్తిస్తున్నరనివిమర్శించారు. ఢిల్లీ పెద్దల మెప్పు కోసమే రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టారని విమర్శించారు. గతంలో సోనియాగాంధీని బలిదేవత అని, రాహుల్ గాంధీని ముద్దపప్పు అని తిట్టాడు.. ఇప్పుడు వాటిని కవర్ చేసుకోవడానికే రాజీవ్ విగ్రహం పెట్టాడన్నారు. పదేళ్ల కెసిఆర్ పాలనలో అన్ని వర్గాలను అభివృద్ధి రైతు సంక్షేమం కొరకు పెద్దపీట వేశారన్నారు. తొమ్మిది నెలలుగా ఇచ్చిన మాటను ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవడం రెవంత్ సర్కార్ విఫలం అయ్యిందని అన్నారు. కేవలం కెసిఆర్ కేటీఆర్ తిట్టడమే రేవంత్ రెడ్డి పనిగా పెట్టుకున్నారని అన్నారు. చంద్రబాబు శిష్యుడైన రేవంత్ రెడ్డి ఆయన,డైరెక్షన్లో పనిచేస్తున్నాడని చెప్పారు తెలంగాణ ఉద్యమ నేపథ్యం తెలంగాణ చరిత్ర జీవన స్థితిగతులు రేవంత్ రెడ్డికి



తెలియని తెలంగాణ వ్యతిరేకి అయిన రేవంత్ రెడ్డి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి మరో మారు తెలంగాణ వ్యతిరేకిగా నిలిచారన్నారు. రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడానికి తాము వ్యతిరేకం కాదని, తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు కోసం ఎంపిక చేసిన స్థలంలో రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడం సరైంది కాదని ఆయన చెప్పారు. ఈ విలేఖరుల సమావేశం లో కార్పోరేటర్లు పెంట రాజేష్ ,పాముకుంట్ల భాస్కర్, బాదె అంజలి ,గాధం విజయ కల్వచర్ల కృష్ణ వేణీ, ఎన్.వి.రమణ రెడ్డి, నాయకులు నడిపెల్లి మురళీధర్ రావు, పి.టి. స్వామి, అచ్చే వేణు ,బోడ్డు రవీందర్ ,చల్లగురుగుల మెగిళి పిల్లి రమేష్, చెలకలపల్లి శ్రీనివాస్, నూతి తిరుపతి,ఇంజపురి నవీన్ జక్కుల తిరుపతి తోకల రమేష్ ,సట్టు శ్రీనివాస్ ,యాసర్ల తిమ్మెతి, రామరాజు, వడ్లూరిరాములు, రాజేష్ ,మహేందర్, రమ్య యాదవ్,ముద్దసాని సంధ్యా రెడ్డి, ఆవునూరి వెంకటేష్, తిరుమల, గుర్రం పద్మ ,అరె లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com